


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 14 సెప్టెంబర్ 2025 13 పేజీలు


# అంగన్వాడీల.. అరిగోస..

## మూరెడు జీతం.. బారెడు బాధ్యతలు..



- పని ఒత్తిడితో అధిక భారం.
- గౌరవ వేతనం పేరుతో గత ప్రభుత్వం దగా.
- సమ్మె బాట పట్టినా దిగిరాని వైనం.
- నయా ప్రభుత్వంపై కొండంత ఆశలు.
- మళ్లీ సమ్మెబాట పట్టే యోచనలో అంగన్వాడీలు..

సూర్య మెట్‌పల్లి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధులు నిర్వహిస్తూ అధిక పని భారంతో అంగన్వాడీలు అరిగోస పడుతున్నారు. అరకొర వేతనాలతో కుటుంబం గడవక అష్టకష్టాలు అనుభవిస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 38 వేల మంది అంగన్వాడీ ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా ఉంది.వచ్చే జీతం మూరెడు బాధ్యతలు మాత్రం బారెడు అన్న చందంగా అంగన్వాడీ కేంద్రం పనులే కాకుండా ఇతర ప్రభుత్వ పనుల ఒత్తిడితో సతమతమవుతున్నారు. దానికి తోడు గత ప్రభుత్వం వారిని ఆశల పల్లకి ఎక్కించి నట్టేట ముంచింది గౌరవ వేతనం పేరుతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను దూరం చేసింది. కనీస వేతనంతో పాటు తమ న్యాయ బద్ధమైన డిమాండ్ తీర్చాలంటూ సమ్మెబాట పట్టినా నాటి ప్రభుత్వం దిగి రాలేదు. అంతేకాక వారిపై కేసులు పెట్టి నయవంచన చేసింది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారిలో ఆశలు చిగురించాయి. కానీ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా ఒక్క సమస్య కూడా పరిష్కారం కాకపోవడంతో వారు ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు. మళ్లీ అంగన్వాడీలు సమ్మె బాట పట్టే యోచనలో ఉన్నట్లు తెలుస్తుండగా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిస్కరించాలని వేడుకుంటున్నారు. (వివరాలు 2లో)




# రాజన్న ఆలయ వైభవంకు సర్వం సన్నద్ధం

- ప్రధాన ఆలయ విస్తరణ పనులకు వీటీడీఏ శ్రీకారం
- పక్కా ప్రణాళికలతో అభివృద్ధికి అడుగులు
- భక్తులకు సులభ దర్శనం.. మెరుగైన వసతుల కల్పన
- మొదటి దశలో 111 కోట్లతో విస్తరణ పనులు
- 35.25 కోట్లతో అన్నదాన సత్ర భవనం,నిర్మాణ పనులు ప్రారంభం
- 47.86 కోట్లతో 80 ఫీట్ల ఆలయ రోడ్డు విస్తరణ పనులు
- 2027 నాటికి రూ.700 కోట్లతో అన్ని దశల పనులు పూర్తి చేయడమే లక్ష్యం
- తీరనున్న ట్రాఫిక్ సమస్య, భక్తులకు అన్ని వసతులు



సూర్య వేములవాడ

రాజన్న భక్తులకు సులభంగా స్వామివారి దర్శనం, మెరుగైన వసతులు కల్పించే పనులకు శ్రీకారం చుట్టింది ప్రజా ప్రభుత్వం. వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ(వీ.టీ.డీ.ఏ) ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ విస్తరణ, అన్నదాన సత్రం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది. వేములవాడ మూల వాగు నుంచి ప్రధాన ఆలయం వరకు బ్రిడ్జి, రహదారి నిర్మాణం పనులు మొదలయ్యాయి. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా అన్ని నిర్మాణాలను ఆగమ శాస్త్రానుసారంగా పనులు చేపడుతూ భక్తులకు అన్ని వసతులు కల్పించేందుకు సర్వం సిద్ధమవుతుంది.వేములవాడ అభివృద్ధి ప్రణాళిక ఏకపక్షంగా కాకుండా, విస్తృత చర్చల అనంతరం ఖరారైంది. శృంగేరి పీఠాధిపతి ఆశీర్వాదం, పండితులు, ప్రముఖులు, పట్టణ పెద్దల సూచనలు, స్థానిక ప్రజల అభిప్రాయాలు, మీడియా వర్గాల సూచనలతో తుది రూపు దాల్చింది. ఆలయ నిర్మాణ డిజైన్ల ఇటీవల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. (వివరాలు 2లో)

# మహ్మద్ ప్రవక్త బోధనలు మరువలేనివి

## -రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సూర్య రాజన్న సిరిసిల్ల.



మహ్మద్ ప్రవక్త బోధనలు మరువ లేని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలో సిరిసిల్ల పట్టణ మజీద్ కమిటీ వారి ఆధ్వర్యంలో మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా నిర్వహించిన మిలాద్ ఉన్ నబి వేడుకల్లో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధనలు సదా ఆచరణీయం అన్నారు. మహ్మద్ ప్రవక్త బోధనలు అన్ని తరాలవారికీ మార్గదర్శకాలు. ప్రేమ, సహనం, సామరస్యమే ఆయన సందేశం అని,ఈ విలువలు నేటి సమాజానికి ఎంతగానో అవసరం అని అన్నారు. చిన్ననాటి నుండి ప్రతి రంజాన్ వేడుకల్లో పాల్గొంటున్ననని అన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలి అని వారు పిలుపునిచ్చారు. మతసామరస్యాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా మద్దతుగా నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ నాగుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాశ్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ వైభవంకు సర్వం సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి)

**- మార్గం.. సుగమం..**

వేములవాడలో ఎన్నో దశాబ్దాల కల నెరవేరనున్నది. మూలవాగు నుంచి శ్రీ రాజ రాజేశ్వర ఆలయం వరకు ఇప్పుడు ఉన్న 40 ఫీట్ల రోడ్డు స్థానంలో 80 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 47 కోట్ల 86 లక్షలు మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వి.టి.డి.ఏ. వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చొరవ తో రోడ్డు విస్తరణలో ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు నష్ట పరిహారం చెక్కులు అందజేసిన తరువాత కూల్చివేత పనులకు శ్రీకారం చుట్టారు. ఇటీవల పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అలాగే మూల వాగు వద్ద స్థలాలు సేకరించి ఆ పనులు వేగంగా చేపట్టేలా కలెక్టర్ దగ్గరుండి పర్యవేక్షించారు. రూ. 6 కోట్ల 56 లక్షలతో ప్రస్తుతం బ్రిడ్జి పనులు మొదలయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో పాటు పట్టణ వాసుల ట్రాఫిక్ కష్టాలు దూరం కానున్నాయి.

**- ఆకర్షణీయంగా మహా మండపం, గోపురాలు**

మొదటి దశలోనే 111 కోట్ల రూపాయల వ్యయంతో మహా మండపం, నిత్య కల్యాణ మండపం, ధర్మ గుండం పునరుద్ధరణ, కొత్త రాజ గోపురాలు ఆకర్షణీయంగా నిర్మించేందుకు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. యాత్రికుల సౌకర్యార్థం విశాల ప్రాకారాలు, ప్రత్యేక క్యూ లైన్లు కూడా సిద్ధమవుతున్నాయి. రాబోయే దశల్లో గుడి చెరువు ఘాట్ అభివృద్ధి, బండ్ సుందరీకరణ, (బ్యూటిఫికేషన్), మల్టీ లెవెల్ పార్కింగ్, వాహనాల కోసం విస్తృత స్థలాలు కూడా అభివృద్ధి కానున్నాయి. అలాగే షాపింగ్ కాంప్లెక్సులు, హెల్ప్ డెస్క్, సాంస్కృతిక వేదికలు ఏర్పాటు కానున్నాయి. ఆలయం వద్ద రూ. 25 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఎంతో మందికి ఉపాధి కల్పించేందుకు వీలు కానున్నది.

**- ఒకేసారి వెయ్యిమంది భోజనం చేసేలా..**

రూ. 35.25 కోట్లతో అన్న దానసత్ర భవనం నిర్మాణం జరుగుతోంది. ఒకే సారి వెయ్యి మంది భోజనం చేసే డైనింగ్ హాల్, 600 మందికి వెయిటింగ్ హాల్, లడ్డూ తయారీ కేంద్రం, ఆధునిక వంట శాలలు అందించగల సామర్థ్యం కలుగనుంది.



**- కొత్త నిర్మాణాలకు ..**

వేములవాడలో ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా పాత కట్టడాల కూల్చివేత, కొత్త నిర్మాణాలకు స్థలం సిద్ధం చేసే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే భారీ యంత్రాలతో పాత గోడలు, నిర్మాణాలను తొలగించి శుభ్రపరిచే ప్రక్రియ కొనసాగుతున్నది. ఈ ప్రాజెక్ట్ కింద రూ.150 కోట్ల వ్యయంతో రహదారుల విస్తరణ, రూ.3.40 కోట్లతో భూసేకరణ, కంపౌండ్ వాల్ నిర్మాణాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు, మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నారు.

**- భీమేశ్వర ఆలయంలో పనులు..**

శ్రీ బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు రూ. 10 కోట్ల నిధులతో శరవేగంగా కొనసాగుతున్నాయి. రూ. 12 కోట్ల నిధులతో గుడి చెరువులో చేపట్టిన పనులు తుది దశకు చేరుకున్నాయి. రాజన్న ప్రధాన ఆలయంలో స్వామి వారికి నిత్య పూజలు యథావిధిగా కొనసాగుతాయి. శ్రీ భీమేశ్వర ఆలయంలో రూ. 3 కోట్ల 44 లక్షలతో కల్యాణ మండపం, హోమ, వ్రత మండపం, షెడ్ నిర్మాణం, క్యూ లైన్లు, సీసీ ఫ్లోరింగ్ పనులు కొనసాగుతున్నాయి.

**- రాజన్న కోడెల సంరక్షణపై ప్రత్యేక దృష్టి**

వేములవాడ రాజన్నకు ఎంతో ప్రీతిపాత్రమైన కోడె మొక్కు. కోడెల సంరక్షణకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గోశాలలో సీ సీ ఫ్లోరింగ్, షెడ్లు నిర్మింపజేశారు. ఇతర పారిశుద్ధ్య పనులు నిత్యం చేయిస్తున్నారు. ఇప్పటిదాకా చిన్న సన్నకారు రైతులకు మొత్తం 2 వేల కోడెలను పంపిణీ చేయించారు. కోడెల ఆరోగ్య సంరక్షణకు పశు వైద్య సిబ్బందిని నియమించారు. కోడెలకు నిత్యం పచ్చిగడ్డి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. గోశాలలోని జీవాలకు పచ్చగడ్డి సమస్య పరిష్కారానికి 40 ఎకరాల ప్రభుత్వ భూమిలో పచ్చగడ్డి పెంచేందుకు చర్యలు ప్రారంభించడం జరిగింది. జీవాలకు నిత్యం పచ్చగడ్డి అందుబాటులో ఉంటుంది.

**- ఆలయ అభివృద్ధి పనులపై ప్రత్యేక పర్యవేక్షణ**

వేములవాడ ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, వీ టీ డీ ఏ వైస్ చైర్మెన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తరచూ సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారు. కలెక్టర్ రహదారులు, డ్రైనేజీ, భూసేకరణ, భద్రతా చర్యలపై ప్రత్యేకంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. వేములవాడ పట్టణం, శ్రీ రాజరాజేశ్వర ఆలయం అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక గమ్యస్థానంగా అవతరించనుంది.

**- వేములవాడను టెంపుల్ సిటీగా మార్చడమే లక్ష్యం**



ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళిక వేములవాడ ను టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసేందుకు భారీగా నిధులు మంజూరు చేస్తున్నది. శృంగేరి పీఠాధిపతులు, వాస్తు పండితులు, ప్రముఖుల సలహాలు, సూచనలు మేరకు రాజన్న ఆలయాన్ని విస్తరిస్తున్నాము. భక్తులకు సులభంగా.. వేగంగా దర్శనం కల్పిస్తం..ఆలయ అభివృద్ధి కి సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేసి ప్రత్యేక దృష్టి సారిస్తునందుకు ప్రత్యేక ధన్యవాదాలు

**- ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే**

**- ప్రణాళిక ప్రకారం పనులు..**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వీ టీ డీ ఏ ఆద్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం గడువులోగా పనులు పూర్తి చేసేందుకు పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నాము. ఆలయ విస్తరణ, రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి సహకరిస్తున్న వేములవాడ ప్రజలకు ధన్యవాదాలు.

**- సందీప్ కుమార్ ఝా, వీ టీ డీ ఏ వైస్ చైర్మెన్, జిల్లా కలెక్టర్**





# అంగన్వాడీల.. అరిగోస..



(మొదటి పేజీ తరువాయి)

## ..పని ఒత్తిడితో అధిక భారం..

కోరుట్ల,మెట్‌పల్లి రెండు మున్సిపల్ పట్టణాలను కలుపుకొని జిల్లా వ్యాప్తంగా పరిధిలో 1065 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. అందులో 1020 మంది టీచర్లు, 740 మంది ఆయాలు ఉద్యోగులుగా కొనసాగుతున్నారు. కాగా 45 మంది టీచర్లు, 325 మంది ఆయాల పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో కొనసాగే అంగన్వాడీ కేంద్రాలలో పోషణ్ ట్రాక్ అనే కేంద్రానికి సంబంధించిన యాప్, న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం అనే రాష్ట్రానికి సంబంధించిన రెండు యాప్ లలో రోజువారీ అప్డేట్స్ అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. రెండు యాప్ లలో అప్లోడ్ చేయాల్సిన అంశాలు ఒక్కటే అయినప్పటికీ రెండు యాప్ లలో చేయడం వల్ల సమయం వృథా అవుతుంది. దానికి తోడు పట్టణాల్లో అయితే మున్సిపల్ ప్రభుత్వ పనులు, గ్రామాల్లో అయితే గ్రామ ప్రభుత్వ పనులు వీరి ద్వారానే చేయిస్తున్నారు. దీంతో పని ఒత్తిడి పెరిగి అనారోగ్యానికి గురికావడమే కాకుండా కొంతమంది గుండె సంబంధిత వ్యాధులతో మరణించారు.

## ..పట్టించుకోని గత ప్రభుత్వం..

ప్రభుత్వ పథకాలు అమలు కావడంలో కీలకపాత్ర పోషించే అంగన్వాడీల కష్టాలు అన్ని ఇన్ని కావు. దానికి తోడు గత బీఆర్ఎస్ ప్రభుత్వం టీచర్ కు రూ.13,650 ఆయాకు రూ.7800 గౌరవ వేతనం ఇచ్చి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను దూరం చేసి దగా చేసింది. దీంతో పాటు ఉద్యోగ పదవీ విరమణ వయస్సును 65ఏళ్లకు పెంచింది. కనీస వేతనంతోపాటుగా తమ న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాల అంగన్వాడీలు 2023 సెప్టెంబర్ 18 నుంచి అక్టోబర్ 4 వరకు 24రోజుల పాటు నిరవధిక సమ్మెకు దిగారు. కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడి ఇలా రోజుకు ఒక రకమైన నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అయినా గత ప్రభుత్వం దిగి రాలేదు కదా అంగన్వాడీ యూనియన్ సభ్యులపై కేసులను మోపింది. అంతేకాకుండా నిరవధిక సమ్మె నిర్వహించిన 24రోజుల జీతం కూడా గత ప్రభుత్వం వారికి చెల్లించలేదు. అయితే తరువాత డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అంగన్వాడీ లలో ఆశలు చిగురించాయి. మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను అంగన్వాడీలు కలిసిన నేపథ్యంలో ఆమె సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారాని కృషి చేస్తానని హామీ కూడా ఇచ్చారు. కానీ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా వారి సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. ఇక అంగన్వాడీలు మళ్లీ సమ్మెబాట పట్టే యోచనలో ఉన్నట్లు సమాచారం.

## ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి..

**సాయిశ్వారి. టీచర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు.**



అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. టీచర్ కు రూ.26 వేలు ఆయాకు రూ.18వేల కనీస వేతనం అందించాలి. హెల్త్ కార్డులు వర్తింపజేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి. మహారాష్ట్ర ప్రభుత్వం లాగా అంగన్వాడీలను గ్రేడ్ 3 ఉద్యోగులుగా గుర్తించి, ప్రభుత్వ పాఠశాలల మాదిరి సెలవులు ఇవ్వాలి. గ్రేడ్ 2 సూపర్ వైజర్ పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలి. 24 రోజులు చేసిన సమ్మె సమయంలో ఇవ్వని జీతాన్ని వెంటనే చెల్లించాలి..

## పని భారం తగ్గించాలి..

**మాదాస్తు లక్ష్మి.టీచర్స్ హెల్పర్స్ యూనియన్ లీడర్ మెట్‌పల్లి.**



అంగన్వాడీ సెంటర్ నిర్వహణతోపాటు ఇతర ప్రభుత్వ పనులు చేయడం వల్ల పని భారం పెరుగుతుంది. దీంతో అనారోగ్యానికి గురయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రభుత్వం మాపై పనిభారం తగ్గించాలి. దీంతో సెంటర్లోనే ఎక్కువ సమయం గడిపి పిల్లలకు మరింత మెరుగైన సేవలు అందిస్తాం. అలాగే గర్భిణీలకు అందించే అనుబంధ పోషకాలను వారి ఇంటికే నేరుగా పంపించాలి. అలాగే అంగన్వాడీ అద్దె భవనాల బిల్లులు, ఆరోగ్య లక్ష్మి బిల్లులతోపాటు మెను చార్జీలను సకాలంలో చెల్లించాలి. ముఖ్యంగా ప్రతి నెల 1వ తేదీన జీతం చెల్లించాలి.

## ..రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి.

**.మాదాస్తు పద్మ. టీచర్స్ హెల్పర్స్ యూనియన్ లీడర్ మెట్‌పల్లి.**



గత ప్రభుత్వం పెంచిన పదవీ విరమణ వయస్సును 61కి తగ్గించాలి.దీంతోపాటు పదవీ విరమణ బెనిఫిట్స్ కింద టీచర్ కు రూ.10 లక్షలు, ఆయాకు రూ.5 లక్షలు ఇవ్వాలి. పదవీ విరమణ అనంతరం పింఛన్ సౌకర్యం కల్పించాలి. ప్రస్తుతం విధుల్లో మరణించిన టీచర్ కు రూ.20 వేలు, ఆయాకు రూ.10వేలు దహన సంస్కారాలకు ఇచ్చి చేతులు దులుపుకుటున్నారు.విధుల్లో మరణించిన టీచర్ కు రూ.5లక్షలు,ఆయాకు రూ.3లక్షల నష్టపరిహారం అందజేసి కుటుంబాలను ఆదుకోవాలి.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 14 సెప్టెంబర్ 2025 

# యూరియా సరఫరా బాధ్యత కేంద్రానిదే

## - బిఆర్ఎస్ నేతలపై మండిపడ్డ కేకే

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రైతులకు యూరియా సరఫరా బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనన్న విషయం తెలిసి కూడా బిఆర్ఎస్ నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మండిపడ్డారు. శనివారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన యూరియా వివరాలను కేంద్రానికి ఎప్పుడో పంపిందని,అయితే కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరా చేయకపోవడం వల్లే రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. ఆపరేషన్ సింధూర్ వల్ల చైనా నుంచి రావాల్సిన యూరియా రాకపోవడంతో ప్రస్తుతం రాష్ట్రంలో ఏరియా కొరత ఏర్పడిందని ఆయన తెలిపారు. ఈ విషయంపై కనీస అవగాహన అవగాహన లేకుండా బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు మాట్లాడ్డం సిగ్గుచేటు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై కాంగ్రెస్ నాయకులు చేసిన విమర్శలు నిజమయ్యాయని,సాక్షాత్తు కేసీఆర్ బిడ్డ కల్వకుంట్ల కవిత కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ఆరోపించిన విషయాన్ని గుర్తు చేశారు. యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విషయంలో వివక్షకు పాల్పడుతోందని బిజెపి పాలిత రాష్ట్రాల్లో మాత్రం యూరియా కొరత లేదని ఆరోపించారు. స్వతంత్ర భారతదేశంలో ఎవ్వరు చేయని విధంగా కుల గణన చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే దిక్సూచిగా నిలిచిందని కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర దేవరాజ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఆడేపు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తిలో బీజేపీ కార్యకర్తల సమావేశం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో శనివారం రోజున మండల బీజేపీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17న ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం, తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆరోజు చేసే కార్యక్రమాల గురించి మండలంలోని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కార్యాచరణ గురించి వివరించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం హాజరై పార్టీ ఇచ్చినటువంటి కార్యక్రమాలను విజయవంతం చేసే బాధ్యత గ్రామాలలోని కార్యకర్తలపై ఉన్నది అని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు మార్తా సత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, కౌన్సిల్ మెంబర్ పోశెట్టి రాకేష్, మండల ప్రధాన కార్యదర్శులు మర్రి మల్లేశం,గంగరాజు,మండల ఉపాధ్యక్షులు లోకోజి సతీష్, గడిగొప్పుల జీవన్,నాయకులు చిలుమల హనుమయ్య చారి, చింతకుంట గంగాధర్, ఎగుమంటి శ్రీనివాస్ రెడ్డి,మండల కార్యదర్శులు బంధం తిరుమల్ రెడ్డి, యువ మోర్చా మండల అధ్యక్షులు మోత్కుపల్లి రాజశేఖర్, సేవా పక్షం ప్రోగ్రాం కన్వీనర్, చింతకుంట సాగర్, కో కన్వీనర్ బోరుగాయ తిరుపతి, గోస్కుల కమలాకర్, చిర్రాం తిరుపతి, ఎల్లాల తిరుపతిరెడ్డి, పాటి సుధాకర్, దుర్శెట్టి రాజు, కోటయ్య, పకిడే శ్రీకాంత్, అనంతరం బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన నియామకం

**సూర్య కరీంనగర్**



రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు ఆదేశాలతో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్‌గా వెన్నం రజిత రెడ్డి జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి చేతులమీదుగా ఆర్డర్ కాపీ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బీసీ, రవాణా శాఖ మంత్రి అయిన పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుకుంటున్నాను. రాబోయే రోజుల్లో జరగనున్న స్థానిక సంస్థ, మున్సిపల్ ఎన్నికలలో మహిళా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని త్వరలోనే అన్ని డివిజన్ కమిటీలు పూర్తిచేసి నా బాధ్యతను నిర్వహిస్తానని తెలిపారు.

## ఘనంగా ఎన్ వి కృష్ణయ్య వర్ధంతి వేడుకలు


**సూర్య సిరిసిల్ల టౌన్**



కామ్రేడ్ ఎన్.వి.కృష్ణయ్య వర్ధంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఏఐఎఫ్టియు న్యూ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ససారం ఆల్ ఇండియా కేత్ మజ్దూర్ కిసాన్ జాతీయ మహాసభలకు హాజరైనటువంటి ఏఐఎఫ్ టియున్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సోమిశెట్టి దశరథం అధ్యక్షతన కామ్రేడ్ ఎన్ వి కృష్ణయ్య వర్ధంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎఫ్టియు న్యూ జాతీయ సహాయ కార్యదర్శి కామ్రేడ్ సాహి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశంలు పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ ఎన్ వి కృష్ణయ్య 1989లో ఎమ్మెల్యేగా ఎన్నికై సిరిసిల్ల ప్రాంతంలో మచ్చలేని నాయకునిగా కార్మికుల పక్షపాతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు అవినీతి రహితంగా సమ సమాజ నిర్మాణం కోసం అంతులేని కృషి చేశారని కొనియాడారు. వారి ఆశయాలను సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యకర్తలు భవిష్యత్తు తరాలకు అందించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయంలో తడక రాములు,గుజ్జ దేవదాస్ ఆఖేన సత్తయ్య,నారాయణ,బీహార్ లోని ససారంలో తెలంగాణ రైతు కూలి సంఘం కోశాధికారి కామ్రేడ్ భామండ్ల రవీందర్,సహాయ కార్యదర్శి ఈర్ల పైడి రామచందర్ కుమార్,అశోక్, కత్తుల మారుతి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

**సూర్య కోనరావుపేట**



కాంగ్రెస్ పార్టీలో పలువురు బిఆర్ఎస్ నాయకులు చేరారు. కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ అబ్బసాని శంకర్ గౌడ్, ధర్మారం గ్రామానికి చెందిన కొలనూర్ ప్యాక్స్ డైరెక్టర్ ఇప్ప రాములు, మరిమడ్ల మాజీ సర్పంచ్ మాట్ల అశోక్,మాజీ వార్డ్ సభ్యులు బొడ్డు కిషన్ తో పాటు మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు.వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి వాటిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్,ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య, మార్కెట్ డైరెక్టర్లు వెంగలి వెంకన్న, ప్రభాకర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, లింబయ్య, ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ గొట్టే రుక్మిణి,జిల్లా నాయకులు నాలుక సత్యం,గోపాల్, శంకర్,అతికం శ్రీనివాస్, వెలిశాల శ్రీనివాస్, గంగుల ఎల్లయ్య,జాప నాగయ్య,అసరి అంజయ్య, శివరాత్రి శ్రీనివాస్, భాస్కర్ రావు, పర్శరాములు,తదితరులు పాల్గొన్నారు.

## సేవా పక్షం సన్నాహక సమావేశం

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో సెప్టెంబర్ 17 తేదీన ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం, తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని ఆరోజు చేసే కార్యక్రమాల గురించి మండలంలోని పార్టీ నాయకులకు కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి హాజరై పార్టీ ఇచ్చినటువంటి కార్యక్రమాలను విజయవంతం చేసే బాధ్యత గ్రామాలలోని కార్యకర్తలపై ఉన్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి, జిల్లా సోషల్ మీడియా జూకంటి అఖిల్,జిల్లా కోశాధికారి ఆసాని లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు ఇటికల రాజు, కోసిని వినయ్, ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల ఆశీర్వాద్,కొడం భవిత,ఇటికల మహేందర్, బూత్ అధ్యక్షులు కర్నె గణేష్, కరెండ్ల రవీందర్ రెడ్డి,బోల్గం భాస్కర్,బక్కశెట్టి రాజేందర్, అమరగొండ రాజు, గోనపెల్లి శ్రీనివాస్, కందుకూరి మహేశ్, సామల బాల మల్లేశం, బోయిని రాజు శేఖర్, సిరిసిల్ల శ్రీనివాస్, జిందం సంతోష్,మ్యాకల సురేష్,కాళి చరణ్,నాగుల శ్రీనివాస్, ఉమ్మరెడ్డి అరవింద్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిరాయింపుల ఎమ్మెల్యేల దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య సిరిసిల్ల టౌన్**



పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలంటూ బిఆర్ఎస్ నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల నేతన్న చౌక్ వద్ద ఫిరాయింపు ఎమ్మెల్యేల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీపై గెలిచిన పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరి మేము పార్టీ మారలేమంటూ మాట్లాడటం సిగ్గుచేటని,దమ్ము ధైర్యం ఉంటే ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి బై ఎలక్షన్‌కు రావాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన రోజే ప్రజలు మిమ్మల్ని తిరస్కరించారని,రేవంత్ రెడ్డి పాట పాడుతూ తిరిగే మీరు బీఆర్ఎస్ పార్టీ లోనే ఉన్నా మేదం సిగ్గుచేటని,ప్రజల కష్టాలపై మాట్లాడే నైతిక హక్కు ఉందా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా దమ్ము ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయలని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కే.అఫ్రోజ్,బూత్ కురి శివరాజ్,కోడం వెంకటేశం,ముద్దం అనిల్ గౌడ్, అందే సుదర్శన్,హరీష్, శ్రీనివాసరావు, జగన్,నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## చామనపల్లిలో చొక్కారావు విగ్రహం ఏర్పాటుకు కృషి

**06 సూర్య కరీంనగర్**



చామనపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే చామనపల్లి చొక్కారావు విగ్రహం ఏర్పాటు కోసం సిపిఐ కృషి చేస్తుందని జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చొక్కారావు ప్రజా సేవకు ప్రతీక అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సిపిఐ జెండా ఆవిష్కరించి, చొక్కారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీనియర్ నాయకుడు బుర్ర రాజమల్లును సన్మానించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, మెరుగు కొమురయ్య, బొగొండ అయిలయ్య, నెల్లి రాజేశం, నాంపెల్లి రాజు, రాజమల్లు, మెరుగు రాములు, ఎగుర్ల చెన్నయ్య, ఇరుకుల బాబు, బొందాల మల్లయ్య, శంకరయ్య, పబ్బతి కిష్టారెడ్డి, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

జగిత్యాల

ఆదివారం 14 సెప్టెంబర్ 2025 4


# పేద కుటుంబానికి మంత్రి అడ్లూరి భరోసా

## - ఎల్ఓసి అందించి అండగా నిలిచిన సంక్షేమ శాఖ మంత్రి

**సూర్య ఎండపల్లి**

పేద కుటుంబానికి చెందిన వ్యక్తికి సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ ఎల్ఓసి అందించి ఆ కుటుంబానికి, అండగా నిలిచారు, మండలంలోని గోడిసెలపెట గ్రామంలో వన్నెల భీంరెడ్డికి గత 2 నెలల క్రితం మోకాలికి శస్త్ర చికిత్స, జరుగగా, అంతలోనే 2వ మోకాలుకి శస్త్ర చికిత్స కోసం, ఆ పేద కుటుంబం సింగిల్ విండో మాజీ చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి ద్వారా



సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లగా,మొదటి సారి 80,000 రూపాయలు రెండవ సారి 70,000 రూపాయల ఎల్ఓసి మంజూరు చేశారు. మంజూరు చేసిన ఎల్ఓసి పత్రాన్ని గోడిసెలపెట గ్రామశాఖా అధ్యక్షులు గోపు రాకేష్ వన్నెల భీంరెడ్డికి అందించారు. సందర్భంగా పెద్ద కుటుంబ సమస్యను తక్షణమే మంత్రి దృష్టికి తీసుకెళ్లిన, సింగల్ విండో మాజీ చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డికి ఆ కుటుంబ సభ్యులు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందికట్ల రాజేష్, మెరుగు సత్తయ్య, సబ్బు కేశవ్, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రౌడీషీటర్‌పై పీడి యాక్ట్ అమలు...

## - శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు - జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

హత్య, హత్యయత్నాలు, దోపిడీలు, బెదిరింపులు సహా 20 కేసుల్లో ఏ వన్ నిందితుడిగా ఉన్న బండి శ్రీకాంత్ అలియాస్ తరాల శ్రీకాంత్‌పై పీడి యాక్టు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్‌కు చెందిన బండి శ్రీకాంత్ అనే వ్యక్తి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ తరచు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, సామాన్య ప్రజా జీవనానికి భంగం కలిగిస్తూ ఉంటే గతంలో శ్రీకాంత్‌పై రౌడి షీట్ ఓపెన్ చేసి పలు మార్లు కౌన్సెలింగ్ నిర్వహించిన శ్రీకాంత్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో శాంతి భద్రతలకు తరుచూ విఘాతం కలిగించేలా వ్యవహరిస్తు న్నందున పీడి ఆక్ట్ నమోదు చేసి ఉత్తర్వుల కాపీని నిందితునికి కరీంనగర్ జైల్లో అంద జేసి చర్లపల్లి జైలుకు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. తెలంగాణా నియంత్రణ చట్టం ప్రకారం నేరాలకు పాల్పడే వారిని నేర స్తునిగా నిర్ధారించి, ఇతని బారి నుండి ప్రజలను రక్షించాలన్న ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం పి.డి.యాక్ట్ పెట్టడం జరిగింది. ఇట్టి నిందితునిపై గతంలో హత్య, పలు హత్యయత్నం



లు, దొంగతనాలు, బెదిరింపులకు పాల్పడిన 20 కేసులు నమోదు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సామాన్య ప్రజల భద్రత కోసం నేరప్రవర్తన కలిగిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటాము. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై పీడీ యాక్ట్‌తో పాటు, అవసరమైతే నగర బహిష్కరణ అమలు చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రౌడీషీటర్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, పునరావృత నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కృషి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పీడీ యాక్ట్‌ను అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన డిఎస్పి రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్‌గా శివ కుమార్

**సూర్య,రాయికల్**

జగిత్యాల జిల్లాలోని రాయికల్ పట్టణానికి చెందిన బొద్దుల శివ కుమార్‌కి జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను,




యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి శనివారం హైదరాబాద్ గాంధీభవన్‌లో జగిత్యాల జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో రాయికల్ యువకుడికి పదవి దక్కడం చాలా సంతోషకరమైన విషయం అని రాయికల్ పట్టణ, మండల,యూత్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వినూత్ రెడ్డి,జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధీరం రాజేష్,కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట ప్రణయ్,ధర్మపురి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్‌ను సన్మానించిన ఫోర్త్ క్లాస్ ఉద్యోగులు

**సూర్య జగిత్యాల టౌన్**

జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా రాజగౌడ్‌ను శనివారం జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు



క్యారంగుల అరుణ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రాజగౌడ్ ఛాంబర్ కు వెళ్లి పూల బొకే అందించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యూ. నారాయణ, నజీమొద్దీన్, చాంద్ పాషా, శంకర్, రత్నం, సుజనా, సతీష్, శ్రీనివాస్, మోహన్, భాగ్య, రాజు, శేఖర్ రెడ్డి, శేఖర్ తదితరులున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం...

## - సంక్షేమ అధికారిని టి. శ్రీలత

**సూర్య మెట్‌పల్లి**



వసతి గృహంలో విద్యార్థులకు రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని. వసతి గృహ సంక్షేమ అధికారిణి టి. శ్రీలత అన్నారు.జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ ఆదేశాల మేరకు మెట్‌పల్లి పట్టణంలోని ఎస్సి బాలికల వసతి గృహంలో వసతి గృహంలోని విద్యార్థినుల తల్లిదండ్రులతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వసతి గృహాల్లో విద్యార్థినులకు కల్పిస్తున్న వసతుల గురించి వివరించారు. పోషక పదార్థాలతో కూడిన రెండు పూటలా రుచికరమైన భోజనం, ఉదయం అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ అందజేస్తున్నామన్నారు. ఆడపిల్లలకు విద్యా ప్రాముఖ్యత గురించి వివరించారు. సెల్ ఫోన్ వాడకం వలన కలుగు నష్టాలను వివరించారు. పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్ వంటి నేరాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థినుల తల్లిదండ్రుల సలహాలు సూచనలు స్వీకరించారు. వసతి గృహం నుండి విద్యార్థినుల పాఠశాల దూరం ఎక్కువగా ఉండగా గత పేరెంట్స్ మీటింగ్ లో తల్లిదండ్రులు విద్యార్థినులు స్కూల్ కు వెళ్ళడానికి ఆటో ఏర్పాటు చేయమని కోరగా వసతి గృహ సంక్షేమ అధికారిణి శ్రీలత విద్యార్థినుల సౌకర్యార్థం ఆటో ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వసతి గృహంలో పేరెంట్స్ విద్యార్థినుల కోసం మెనూ ప్రకారం వండిన భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

# వసతి గృహాల విద్యార్థుల పేరెంట్స్‌తో సమావేశం

**సూర్య జగిత్యాల అర్బన్**



జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే.రాజ్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్సి బాలుర వసతి గృహం, గిరిజన సంక్షేమ వసతి గృహంలలో వసతి గృహాల సంక్షేమ అధికారులు శ్రీనివాస్ నాయక్, మధు వసతి గృహాలలోని విద్యార్థినుల తల్లిదండ్రులతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతుల గురించి వివరించారు. పోషక పదార్థాలతో కూడిన రెండు పూటలా రుచికరమైన భోజనం, ఉదయం అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ అందజేస్తున్నామన్నారు. సెల్ ఫోన్ వాడకం వలన కలుగు నష్టాలను వివరించారు. తల్లిదండ్రుల సలహాలు, సూచనలు స్వీకరించారు. అనంతరం వసతి గృహంలో పేరెంట్స్ విద్యార్థినుల కోసం మెనూ ప్రకారం వండిన భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

# రైతులకు నష్ట పరిహారం అందేలా కృషి చేస్తా

## - కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

**సూర్య మెట్‌పల్లి**

వరద కాలువలో నీటి ప్రవాహం ఎక్కువై పక్కన ఉన్న పొలాల లోకి నీరు వెళ్ళి పంట పొలాలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం



నుండి నష్ట పరిహారం అందేలా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. శనివారం మండలంలోని ఆత్మనగర్‌లో ఇరిగేషన్ ఈఈ, అధికారులతో కలిసి నీట మునిగిన పంటపొలాలను పరిశీలించారు. రైతులు నష్ట పరిహారం అందేలా కృషి చేయాలని కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. బ్యాక్ వాటర్ మళ్ళీ రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆత్మనగర్, ఆత్మకూర్ పెద్ద చెరువు నుండి వచ్చే నీళ్ళు కాలువ ద్వారా వెళ్లేలా చూడాలని రైతులు కోరగా. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజి రెడ్డి, మాజీ ఎంపీపీ పాలేపు నీల, మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, రాయల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకాన్ని తక్షణమే అమలుపరచాలి

## - తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అన్నదాతల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే అమలు పరచాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాలు, అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో అన్నదాతల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆపద కాలంలో రైతులకు అండగా ఉండే ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసినట్లయితే ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో రైతులకు పంట నష్టపరిహారం అందే అవకాశం ఉంటుందన్నారు. అకాల వర్షాలతో, ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోతున్న రైతుల ఆవేదనను, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని దేశవ్యాప్తంగా అమలు అవుతున్న ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# పెద్దపల్లి

ఆదివారం 14 సెప్టెంబర్ 2025 

## రాజీ మార్గమే... రాజ మార్గం...

### - లోక్ అదాలత్‌లతో సత్వర న్యాయం - జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్



**సూర్య-సుల్తానాబాద్**

రాజీ మార్గమే రాజ మార్గం అని, లోక్ అదాలత్ లతో ఇరువర్గాలకు సత్వర న్యాయం అందుతుందని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకుని మండల న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మున్సిఫ్ కోర్టు అవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో ఇరు వర్గాల రాజీ కుదుర్చుకుని కేసులను పరిష్కరించుకోవచ్చనీ, తద్వారా ఇరు వర్గాలకు సమ న్యాయం అందుతుందని అన్నారు. క్షణికావేశంలో చేసిన నేరాల వల్ల భవిష్యత్తు కోల్పోతారని, వ్యయ్య ప్రయాసలకు గురికాకుండా ఉండేందుకు లోక్ అదాలత్ లలో కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్, కుటుంబ తగాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సివిల్ కేసులకు సంబంధించిన దాదాపు కేసులు పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, లోక్ అదాలత్ సభ్యులు మాడూరి ఆంజనేయులు, చీకటి సంతోష్ కుమార్, న్యాయవాదులు పడాల శ్రీరాములు, వోద్నాల రవీందర్, జోగుల రమేష్, అవునూరి సత్యనారాయణ, ఆవుల శివకృష్ణ, సామల రాజేంద్ర ప్రసాద్, మల్యాల కరుణాకర్, స్నేహ, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పై దృష్టి పెట్టాలి

**- ఏ ఎన్ ఎం సరోజన**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



విద్యార్థులు తమ వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏఎన్ఎం సరోజన సూచించారు.కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో శని వారం వసతి గృహ విద్యార్థి- తల్లిదండ్రుల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఏఎన్ఎం సరోజన హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలియజేస్తూ, పరిసరాల పరిశుభ్రత పై వివరించారు. వసతి గృహ సంక్షేమాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ సంవత్సరం లో ప్రభుత్వం నుండి పంపిణీ చేసిన నోట్ బుక్స్, కార్పెట్, బెడ్ షీట్, స్కూల్ బ్యాగ్, స్కూల్ షూస్, స్పోర్ట్స్ షూస్, చెప్పులు, అందచేయడం జరిగిందన్నారు. 9, 10వ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్, విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు అందరు విద్యార్థులను వారికి ఇచ్చిన మెటీరియల్స్ గురించి మరియు వసతి గృహం లో అందిస్తున్న మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. సమావేశం అనంతరం తల్లిదండ్రులు విద్యార్థులు వసతి పొందుతున్న గదులను, పరిసరాలను, బాత్రూమ్స్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, విద్యార్థులు సాహ పంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరోజన,వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సేవా పక్వాడా విజయవంతం చేయాలి

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు సంజీవ రెడ్డి**

**సూర్య- సుల్తానాబాద్**



భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవ పక్వాడ నినాదంతో బీజేపీ ఆధ్వర్యంలో వివిధ సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి అన్నారు. శనివారం సుల్తానాబాద్ రూరల్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన సేవా పక్వాడా జిల్లా కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్, మండల కన్వీనర్ ఉషన అన్వేష్‌ల ఆధ్వర్యంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో రక్తదాన శిబిరాలు, 18న ప్రతి బూత్లో స్వచ్ఛ భారత్, 25న అన్ని బూత్ లో మొక్కలు నాటడం, 2న గాంధీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రీ చిత్రాలకు పుష్పాంజలి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కడారి అశోక్ రావు, సౌదరి మహేందర్ యాదవ్, కొమ్ము తిరుపతి, రఘుపతి రావు, చాతరాజు రమేష్, కొల్లూరి సంతోష్, కోట నాగేశ్వర్,సేవ పక్షం సంతోష్ రెడ్డి, రాజేందర్ రెడ్డి,నాయకులు మల్కా భాగ్యలక్ష్మి పెర్క రమేష్ ఎగురం రామ స్వామి, వడ్లకొండ మహేష్ గౌడ్ లతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఫోటో ట్రేడ్ ఎక్స్పోను విజయవంతం చేయాలి

**సూర్య - సుల్తానాబాద్**

తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం, ఫోటో టెక్, ఎడిట్ పాయింట్ వారు సంయుక్తంగా ఈనెల 19, 20, 21 తేదీలలో హైదరాబాదులోని ఓం కన్వెన్షన్ హాల్,నార్సింగ్ లో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్పోను విజయవంతం చేయాలని,ఫోటోగ్రాఫర్లు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని, ఫోటో,వీడియోగ్రాఫర్లు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఫోటో ట్రేడ్ ఎక్స్పోలు ఉపయోగపడతాయని అన్నారు. పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం సుల్తా నాబాద్ మండల కేంద్రంలో సుల్తానాబాద్ మండల ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్ , పూసాల రామకృష్ణ, శశి వర్ధన్, హరీష్, బీట్ల రమేష్, యెల్ల రాజు, సంపత్, రాజేష్, వినోద్,చింటు,శ్రీనివాస్, సాయి,అశోక్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## మంథని డీ.ఎల్.పి.ఓ 'కొమ్మెర' బదిలీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ నందు డివిజనల్ పంచాయతీ అధికారిగా (డీ. ఎల్. పీ.ఓ) కొమ్మెర సతీష్ బదిలీ అయ్యారు. ఈయన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి డివిజన్ కు బదిలీ అయ్యారు. ప్రమోషన్‌పై రెగ్యులర్ డివిజనల్ పంచాయతీ అధికారిగా బదిలీ కావడం జరిగింది. మంథని డివిజన్ నందు డివిజనల్ పంచాయతీ అధికారిగా బాధ్యతల నిర్వహణ విధిలో నాకు సహకరించిన జిల్లా అధికారులకు, సమస్త మండల పంచాయతీ అధికారులకు, సమస్త పంచాయతీ కార్యదర్శులకు, సమస్త కంప్యూటర్ ఆపరేటర్‌లకు, సమస్త పత్రిక ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ధర్మారంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యయన కేంద్రం

**సూర్య ధర్మారం**

ధర్మారం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని మండల కేంద్రంలోని సాధన డిగ్రీ కళాశాలకు కేటాయించడం జరిగినదని కళాశాల ప్రిన్సిపాల్ ఎంబడి తిరుపతి తెలియజేశారు.ఇట్టి సదవకాశాన్ని మండల కేంద్రంలోని మండల విద్యార్థులు మరియు చుట్టుపక్కల గల మండలంలోని విద్యార్థులు వినియోగించుకోగలరని అయన శెనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రథమ చికిత్స జ్ఞానం - ప్రతి ఇంటికి కావలసిన ఔషధం

**- లయన్స్ డా. శరణ్య యాదవ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**




లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీకాలనీ ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీలో ఫస్ట్ ఎయిడ్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమంను ప్రకృతి వైద్య నిపుణురాలు,లయన్ డాక్టర్ శరణ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు, మహిళలకు ప్రాథమిక ప్రథమ చికిత్స పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ రక్తస్రావం, కాలిన గాయాలు, ఎముకలు విరిగిన సందర్భాల్లో తక్షణం తీసుకోవలసిన చర్యలు, సీపీఆర్ పద్ధతి, అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవల వినియోగంపై వివరించారు.ప్రథమ చికిత్స ప్రతి ఒక్కరికి తెలిసి ఉండటం అత్యవసరం. అది కొన్ని సమయాల్లో పెద్ద ప్రమాదాన్ని నివారించగలదన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**సూర్య - పెద్దపల్లి రూరల్ 01:**

ఉన్నత విద్యా మండలి సూచనల మేరకు ఈ నెల 15, 16 న పెద్దకల్వల డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. లక్ష్మీనర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో బి ఏ, బిఎస్సి, బికాం కోర్సులలో సీట్లు అందుబాటులో ఉన్నాయని , ఆసక్తిగల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు నేరుగా రావాలని కోరారు. స్పాట్ అడ్మిషన్ల ద్వారా సీట్లు పొందిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఉండదని ఇట్టి విషయాన్ని విద్యార్థులు గమనించవలసిందిగా సూచించారు.

## ఆర్థిక సహాయం

**- అందజేసిన కాంగ్రెస్ నాయకులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వేల్పుల సాగర్ నానమ్మ వేల్పుల రాజమ్మ కుటుంబానికి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మనం రామచంద్ర రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రోడ్డ బాపన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తోగరీ చంద్రయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్డూరి శ్రీకాంత్, సీనియర్ నాయకులు అడ్డూరి ప్రవీణ్ కుమార్, ఈర్ల పవన్,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# భారీ యంత్రాలపై ఇక ఆపరేటర్లుగా మహిళలకు అవకాశం

## -సీ&ఎండీ నేనావత్ బలరాం ఆదేశాలు జారీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్ గా లేదా బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న మహిళల కు సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పని చేయడానికి ఎంపిక కోసం దరఖాస్తుల్ని ఆహ్వానిస్తోంది. మైనింగ్ రంగంలో మహిళల సాధికారత, సమాన అవకాశాలు, మానవ వనరుల సమర్ధ వినియోగంలో భాగంగా సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఆలోచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నా రు. ఈ మేరకు శనివారం సింగరేణి యాజమాన్యం అన్ని గనులకు, డిపార్ట్మెంట్లకు సర్క్యులర్ విడుదల చేసింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళలకు భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పనిచేసే అవకాశం ఇవ్వడం సింగరేణి చరిత్రలో ఇదే తొలిసారి. ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్ లేదా బదిలీ వర్కర్ గా పనిచేస్తున్న 35 సంవత్సరాల లోపు వయసు ఉండి కనీసం ఏడవ తరగతి పాసైన మహిళా అభ్యర్థులు ఈ ఆపరేటర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవచ్చు అని యాజమాన్యం పేర్కొంది. దరఖాస్తు చేసుకునే మహిళలు శారీరక సామర్థ్యం కలిగి ఉండాలని కనీసం ద్విచక్ర లేదా నాలుగు చక్రాల వాహన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఆగస్టు 2024 కన్నా ముందు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని కూడా యాజమాన్యం పేర్కొంది. పై అర్హతలు గల మహిళా ఉద్యోగులు ఇవ్వబడిన నమూనాలో అప్లికేషన్లు పూర్తి చేసి సంబంధిత గని మేనేజర్ లేదా శాఖాధిపతికి లేదా జనరల్ మేనేజర్ కు అందజేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ తర్వాత జనరల్ మేనేజర్ సిపిపి నేతృత్వంలోని ఒక కమిటీ దరఖాస్తులను పరిశీలించి కనీస అర్హతలు గల అభ్యర్థులను ఎంపిక చేస్తారు. కమిటీ ఎంపిక చేసిన అభ్యర్థులు సిరిసిల్లలో గల తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ సంస్థ హెవీ గూడ్స్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ విభాగంలో శిక్షణ పొందాల్సి ఉంటుంది. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఖాళీల లభ్యతను బట్టి నిర్వహించే ఎంపిక పరీక్షలో ఉత్తీర్ణులు అయిన వారిని ఈపీ ఆపరేటర్ ట్రైనీ కేటగిరి-5 డిసిగ్నేషన్ తో సంబంధిత ఏరియాలకు పంపించడం జరుగుతుంది. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా యాజమాన్యం కోరుతోంది.



# అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ఇక సమరభేరి

## -సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.జ్యోతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకుంటే సమరశీల పోరాటాలు తప్పవని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి జి.జ్యోతి అన్నారు. సెంటనరీ కాలనీ సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్-సీఐటీయూ ఆఫీసు లో అంగన్వాడీ యూనియన్ జిల్లా 4 వ మహాసభ యూనియన్ నాయకురాలు బి. వనజారాణి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొమ్మేటి కొమురయ్య హాజరయ్యి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ టీచర్లకు హెల్పర్ల సమస్యలు పరిష్కరించడంలో విఫలమవు తున్నాయని ఆరోపించారు. కనీస వేతనం తదిత ర చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయకుండా పని భారం పెంచడంలో పోటీ పడుతున్నారని అన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం వేతనం రూ.18000, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రీ ప్రైమరీ స్కూల్ లను అంగన్వాడి అంగన్వాడీ కేంద్రాలకే అప్పగించాలని, ఆన్లైన్ యాప్ ఒకటే ఉండాలని, సమ్మె కాలపు వేతనం చెల్లించాలని, సెప్టెంబర్ 15 నుంచి పోరాటం దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఈ.కుమార్, వెంకటేశ్వర్లు, ఎం హేమలత, ఉమారాణి కే .శోభ ,శ్యామల ,కనక లక్ష్మి,కృష్ణకుమారి ,రామలక్ష్మి,వసంత, చంద్రకళ ,సుగుణ, అంగ న్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.




# బొగ్గు గనుల వేలంపాటను అడ్డుకున్న కార్మిక సంఘాలు సింగరేణి కార్మికులకు క్షమాపణ చెప్పాలి

## -సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

బొగ్గు గనుల వేలం పాటను అడ్డుకున్న కార్మిక సంఘాలు సింగరేణి కార్మికులకు క్షమాపణ చెప్పాలని బీఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పిన్నమనేని వేణుగోపాల్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సెంటినరీ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాజకీయ కారణాల వలన సింగరేణి కార్మికులకు తీవ్ర నష్టం కలిగించిన కార్మిక సంఘాలు ఈ రోజు సింగరేణి భవిష్యత్తును సంకటంలోకి నెట్టాయన్నారు. బొగ్గు గనుల వేలం పాటలో పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మేము స్వాగతిస్తున్నామన్నారు. బీఎంఎస్ జాతీయ నాయకులు కొత్త కాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో సింగరేణి యాజమాన్యం వేలంపాటలో పాల్గొనలని, గనులను సింగరేణి దక్కించుకోవాలని సూచించామని తెలిపారు. ఈ అంశంపై సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో బి ఎం ఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో ప్రతినిధి బృందం 2021లో ఆనాటి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి మెమొరాండం సమర్పించిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యంగా, రాజకీయ పార్టీల పావులుగా మారిన టీబీజీకేఎస్, ఎఐటియుసి, ఐఎన్టియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్ వంటి కార్మిక సంఘాలు తమ రాజకీయ పార్టీల కబంధహస్తాల్లో చిక్కుకొ ని, వారి సొంత ప్రయోజనాల కోసం కార్మికు లను తప్పుదోవ పట్టించి ఆందోళనలు నిర్వహించాయి. దీని ఫలితంగా సింగరేణి సంస్థకు సుమారు రూ.60 వేల కోట్ల నష్టం కలిగిందని, కార్మికులకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రధాన కార్యదర్శి మాదాసి రవీందర్, ఏరియా ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్, బ్రాంచ్ కార్యదర్శి రౌత్ రమేష్ పాల్గొన్నారు.



# అయోధ్య పట్టణాన్ని సందర్శించిన జువ్వాడి నర్సింగరావు

**సూర్య కోరుట్ల టౌన్..**

కోరుట్ల పట్టణ శివారులో గల అయోధ్య పట్నం ను శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు స్థానిక మున్సిపల్ కమిషనర్ రవీందర్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నివాసముంటున్న వడ్డెర జాతి కులానికి చెందిన వారు తమ కాలనీలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలు చేసుకోవడానికి స్థలం ఉంది కానీ అక్కడికి వెళ్లడానికి రహదారి లేదనే విషయాన్ని జువ్వాడి నర్సింగరావు కు విన్నవించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు మీకు దగ్గరలో ఎక్కడైనా ప్రభుత్వ స్థలాన్ని దహన సంస్కారాల నిమిత్తం ఏర్పాటు చేయ డానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ రవీం దర్,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్,పుప్పాల ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యక ర్తలు అయోధ్య పట్నానికి చెందిన కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తుగా హిందీ దివస్ వేడుకలు

**సూర్య, రాయికల్**




రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ రాయికల్ లో భారత రాజ్యాంగం హిందీని అధికారిక భాషగా స్వీకరించిన రోజున, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న నిర్వహించే హిందీ భాషా దినోత్సవం ఈ సంవత్సరం కూడా ముందుగా ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులలో హిందీ భాషపై ఆసక్తిని,గౌరవాన్ని పెంపొందించేందుకు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు పద్య పఠనం, నాటకాలు,పాటలు,హిందీలో ప్రసంగాలు, నృత్యాలు, ప్రాజెక్టు వర్క్ వంటివి చేయడం జరిగింది. ముఖ్యంగా, విద్యార్థులు తమ హిందీ భాషా జ్ఞానాన్ని ప్రదర్శించడానికి,రోజువారీ జీవితంలో హిందీ భాష వినియోగాన్ని ప్రోత్సహించడానికి ఈ కార్యకలాపాలు దోహదపడ్డాయనీ విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు మాట్లాడుతూ విద్యార్థులు హిందీ భాష ప్రాముఖ్యతను,దాని సంస్కృతిని అర్థం చేసుకోవాలన్నదే మా ఉద్దేశ్యం అని,ప్రతి విద్యార్థి హిందీని తమ దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకుని,దాన్ని గౌరవించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరిన రాష్ట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల నియోజకవర్గంలో ఇందిర మ్మ ఇళ్ల నిర్మాణం లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపుల విషయంలో అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని కోరుట్ల పట్టణానికి చెందిన ఉదయ్ బేగం ఇటీవల మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టగా స్థానిక వార్డు అధికారి బిల్లు చెల్లింపు సమయంలో 15వేల రూపాయలు లంచం రూపంలో తీసుకున్నాడని ఈ విషయం బయటకు రావడంతో సదరు అధికారి తిరిగి ఆ డబ్బులు లబ్ధిదారుకు చెల్లించారని ఈ విషయం తమకు విశ్వసనీయంగా తెలిసిందని అన్నారు.కోరుట్ల నియోజకవర్గంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందాలని నియోజకవర్గంలో ఇలాంటి అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కృష్ణారావు జిల్లా కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో కృష్ణారావుతో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కోర్సులకు ఇన్స్ట్రక్టర్ లుగా పనిచేయడానికి మహిళలలు దరఖాస్తు చేసుకోండి

**-ఆర్జీ-3 అధికార ప్రతినిధి సుదర్శనం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న పలు వృత్తి విద్యా కోర్సులకు ఇన్స్ట్రక్టర్ లు అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ఆర్జీ-3 పర్సనల్ విభాగాధిపతి,అధికార ప్రతినిధి బి.సుదర్శనం శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, డిటిపి(కంప్యూటర్), స్పోకెన్ ఇంగ్లీష్, జూట్ బ్యాగ్స్ తయారీ మొదలగు నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలుగా పనిచేయడానికి ఆసక్తి, అర్హత, అనుభవం గల సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు, పరిసర గ్రామాల మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. దరఖాస్తుతో పాటు సంబంధిత విభాగంలో అనుభవ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు జతచేసి రామగుండం-3 ఏరియా జీ.ఎం.కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు తేదీ: 20.09.2025. సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని కోరారు. ఇతర వివరాలకై ఏరియా పర్సనల్ విభాగం నందు సంప్రదించాలని కోరారు.

# రైతన్నలకు యూరియా పంపిణీలో ప్రభుత్వం విఫలం

## - ఐదు ఎకరాలకు ఒకే బస్తానా? - పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రైతుని రాజుల చేసిన కేసిఆర్
## - వెంటనే సరఫరా చేయకపోతే ఆందోళన చేస్తాం - చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**సూర్య, రామడుగు**

రైతన్నలకు యూరియా బస్తాల పంపిణీ సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. శనివారం రామడుగు మండలం రామ దుగు గోపాలరావు పేట గ్రామంలో గ్రోమోర్ సెంటర్ వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులను చూసి అదే దారిలో ప్రయాణిస్తున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ రైతుల వద్దకు వెళ్లి తమ బాధలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతన్నలు మాట్లాడుతూ పాస్ బుక్ మీద ఒక్క యూరియా బస్తానే ఇస్తాం అంటు న్నారు మాకు ఐదు ఎకరాలు వ్యవసాయానికి ఒక్క బస్తా ఏం సరిపోతధి అంటూ తమ ఆవేద నను రైతన్నలు వివరించారు. వారి సమస్య విన్న రవిశంకర్ వెంటనే సంబంధిత అధికారికి ఫోన్ చేసి యూరియా కోసం తల్లడిల్లుతున్న రైతాంగం గురించి వివరించారు.వెంటనే వారికి యూరియా



తెప్పించి రైతులకు అందించాలని కోరారు. అనంతరం రైతులతో ముచ్చటించిన రవిశంకర్ కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎరువుల కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను చూస్తే మళ్లీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రోజులు గుర్తుకొస్తున్నా యన్నారు.తెలంగాణ రాకముందు ఎరువులు విత్తనాల కోసం రైతులు చెప్పులను లైన్‌లో పెట్టి గంటల తరబడి నిరీక్షించారని,ప్రస్తుతం అదే పరిస్థితి ప్రతి చోటా కనిపిస్తుందన్నారు. అన్న దాతలు గత పదిరోజులుగా యూరియా కోసం ఇబ్బందిపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాసు పుస్తకం ఆధార్‌కార్డుపై ఒక్క యూరియా బస్తానే ఇస్తుం డడంతో ఐదెకరాల పదెకరాల భూమి ఉన్న రైతులకు అది ఏ మూలకు సరిపోదని పేర్కొ న్నారు. ఎకరాకు సుమారు రూ. 30వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులకు ఎరువు వేసే సమ యంలో యూరియా లభించకుండా పంట దిగుబడిలో ప్రభావం చూపే అవకాశం ఉంటుం దన్నారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క రోజు కూడా ఎరువుల కోసం ఇబ్బంది లేదని కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడం తోనే ఈ అవస్థ అని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఎకరాకు కనీసం రెండు బస్తాల యూరి యాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటేమరోసారి రైతుల పక్షాన ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# ప్రపంచ సెప్సిస్ దినోత్సవం సందర్భముగా అవగాహన కార్యక్రమం

**సూర్య, కరీంనగర్**

ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సెప్సిస్ కారణంగా లక్షలాది మంది ప్రాణాలు కోల్పో తున్నారు. ప్రపంచ సెప్సిస్ దినోత్సవం సంద ర్భంగా సీనియర్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ తిరునాధర్, డాక్టర్ సంతోష్ దంగేటి కార్డియో తురాసిక్,వాస్క్యులర్ సర్జన్ సెప్సిస్‌పై అవగాహన పెంచడం అత్యంత అవస రమని తెలిపారు. శరీరంలో ఇన్ఫెక్షన్ ఎక్కువయ్యి రక్తంలో వ్యాపించడం వలన శరీరంలోని అవయ వాలు సరిగా పనిచేయకపోవడం సెప్సిస్ అని,



ఇది అత్యవసర వైద్య పరిస్థితి అని తెలియ జేశారు. సెప్సిస్ ప్రధాన లక్షణాలు అయిన అధిక జ్వరం లేదా చల్లర్లు,శ్వాసలో ఇబ్బంది, గుండె వేగం పెరగడం,గందరగోళం లేదా అయోమ యం కలుగుతుంది.ఎలాంటి ఇన్ఫెక్షన్ వచ్చిన వెంటనే సరైన వైద్య చికిత్స తీసుకోవాలి అని తెలియజేశారు, పరిశుభ్రత పాటించడం, వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవడం అత్యంత ముఖ్యం అని వైద్యులు తెలిపినారు.ఈ సంద ర్భంగా అపోలో రీచ్ ఆసుపత్రి పరిపాల నాధికారి డాక్టర్ నాగ సతీష్ కుమార్ ప్రజలకు సందేశమిస్తూ, "సెప్సిస్‌ను సమయానికి గుర్తించి, వెంటనే సరైన వైద్య సహాయం పొందడం ప్రాణాలను కాపాడుతుంది" అని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్ సౌజన్య మైక్రోబయాలజిస్ట్, క్రిటికల్ కేర్ వైద్య బృందం డాక్టర్ సునీల్, డాక్టర్ రహీం పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం

**సూర్య, కరీంనగర్**




కరీంనగర్ సైబర్ క్రైమ్ డిఎస్పీ కోత్వాల్ రమేష్ ఆదేశాల ప్రకారం శనివారంకరీంనగర్ బస్‌స్టాండ్‌లో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంను నిర్వహించడం జరిగింది.ప్రజలకు సైబర్ నేరాల నుండి రక్షణ కోసం ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఆధార్ కార్డు మోసాలు, మాలిషియస్ APK ఫైల్ స్కామ్స్, సిమ్ కార్డ్ దుర్వినియోగం, బ్యాంక్ ఖాతా సమాచార దుర్వినియోగం, ఫిషింగ్ లింక్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, సోషల్ మీడియా ఫ్రాడ్స్, పార్ట్ టైమ్ జాబ్స్ ఫ్రాడ్స్ వంటి సైబర్ నేరాలపై వివరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ అనిల్, సిబ్బంది రవి పాషా, వసీం అక్రమ్ పాలొ న్నారు. RTC సిబ్బంది, పోలీస్ విభాగం సిబ్బంది కూడా సక్రియంగా సహకరించారు.ప్రయాణికులు ఈ వినూత్న కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేసి, సైబర్ అవగాహన కోసం ఇచ్చిన విలువైన సూచనలను అభినందించారు. సైబర్ క్రైమ్ మోసాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలని లేదంటే cybercrime.gov.in websiteలో కూడా నమోదు చేయవచ్చని తెలిపారు.

# బాల్య స్నేహితుల దాతృత్వం

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో నల్లల మల్లారెడ్డి ఇటీవల మరణించారు. వారి కుమారుడు దేవేందర్ రెడ్డి 10వ తరగతి మిత్రులు శనివారం పరామర్శించి, వారి కుటుంబానికి సాను



భూతి వ్యక్తం చేశారు. వారందరు కలిసి రూ.16,800లు అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు.

# అంతర్జాతీయ క్రీడా సదస్సుకు ఎంపికైన అశోక్

**సూర్య, కరీంనగర్**



మొదటి అంతర్జాతీయ క్రీడా సదస్సుకు గుగులోత్ అశోక్ కుమార్ ఎంపికైనట్లుగా కరీంనగర్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి జిల్లా యోగా అసోసియేషన్ కార్యదర్శి నాగి రెడ్డి సిద్ధారెడ్డిలు హర్షం వ్యక్తపరిచారు. ఈ నెల 18 నుండి 20 వరకు నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ ఆధ్వర్యంలో మలేషియాలో జరగనున్న మొదటి అంత ర్జాతీయ క్రీడా సదస్సులో కరీంనగర్లో గతంలో రెజ్లింగ్ కోచ్గా, డివైఎస్ఓగా పనిచేసిన గుగులోత్ అశోక్ కుమార్ అంతర్జాతీయ సదస్సులో పాల్గొంటు న్నారని తెలిపారు. ఇతను ఒక రెస్లింగ్ క్రీడాకారునిపై ఫిజికల్ ఎడ్యుకేషన్ లో రీసెర్చ్ చేస్తున్న సందర్భంగా అతనికి వచ్చిన ఆహ్వానం మేరకు పాల్గొ నుచున్న సందర్భంగా ఆయనను అభినందిస్తూ క్రీడారంగంలో విశిష్టమైన సేవలు అందించి రాబోయే తరానికి ఒక దిక్సూచిగా ఉండాలని వారిని కోరారు.

# మొరాయించిన రైల్వే గేటు

**సూర్య, గంగాధర**

ప్రయాణికుల ఇబ్బం దులు కిలోమీటర్ మేర వాహనాల రద్దీ గంగా ధర మండలం మంగ పేట శివార్లో జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారి రైల్వే గేటు



మొరాయించడంతో ప్రయాణికులు ప్రయాణికులు వాహనదారులు ఇబ్బంది పడ్డారు. రైలు రావడంతో గేటు వేయడం, రైలు వెళ్లిన తర్వాత గేటు తీయ డంలో భాగంగా మొరాయించడంతో ప్రయాణికులు వాహనదారులు చాలా ఇబ్బంది పడ్డారు. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారికి అడ్డంగా రైల్వే గేట్ ఉండడం అది పనిచేయని స్థితిలో మొరాయించడం ప్రయాణికులకు విసుగు చెందే పరిస్థితి నెలకొంది. ఇలాంటి సంఘటన రాకుండా చూడా లని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

## ముమ్మరంగా "మున్నూరు కాపు సభ్యత్వం"

**సూర్య, రామడుగు**

రామడుగు మండలం కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు కనకం అమర్ బాబు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ముమ్మరంగాచేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మున్నూరు కాపు సంఘం సభ్యులకు నిరంతరం కృషి చేస్తా నని అన్నారు. ఈ కార్యక్రమంలో రామడుగు మండల అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూదరి తిరుపతి పటేల్, చొప్పదండి మండల ఇన్చార్జ్ మద్దపల్లి శ్రీనివాస్ పటేల్, కరుణాకర్ పటేల్, నర్సిం లు పటేల్, తోట సత్యనారాయణ పటేల్, కొత్త వెంకటేష్ పటేల్, చిరుత అన్నాయ పటేల్, కుడిమేల రాజేశం పటేల్, శెట్టి మహేందర్ పటేల్, కొత్త అనిల్ పటేల్, మేడి శెట్టి అనిల్ పటేల్, మాడిశెట్టి రాహుల్ పటేల్, చిరుత మధు పటేల్, కొట్టె మురళి పటేల్, తోట కృష్ణ పటేల్,సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పాస్‌పోర్ట్ పోయినది

నేను శ్రీరాముల బాబు తండ్రి లక్ష్మి రాజం నివాసం ధర్మారం గ్రామం, కోనరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాకి చెందినవాడిని. నా వద్ద ఉన్న పాస్‌పోర్ట్ నంబర్ Y3811738గల పాస్‌పోర్ట్ ఇటీ వల పోయినది.చాలా వెతికినా దొరక లేదు. దొరికినవారు దయచేసి సమీప పోలీస్‌స్టేషన్‌కి లేదా కింది నంబర్‌కి అప్పగించగలరు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9618711108


## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకో వలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


# అల్ఫోర్స్ ఇ-టెక్నోలో హిందీ దివస్ వేడుకలు

**సూర్య, కరీంనగర్**

అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో హిందీ దివస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న



అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి హిందీ భాష ప్రాధా న్యాన్ని వివరించారు. హిందీ ద్వారా ఉపాధి అవకాశాలు విస్తారంగా లభి స్తాయని, పోటీ పరీక్షల్లో విజయానికి దోహదం చేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేశారు. కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గిరిజన తెగల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్న నాయకులను సస్పెండ్ చేయాలి

## - లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్

**సూర్య, కరీంనగర్**



తెలంగాణలో గిరిజన తెగల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు సోయం బాబురావు, బద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు లను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేసి, వారిపై రాజ్యద్రోహం కేసులు నమోదు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.ఈనెల 19న "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ, సమితి నాయకులు మాట్లాడుతూ లంబాడీలు, బంజారాలు, సుగాలీలు ఎస్టీల్లో లేరని, వారిని బీసీలలో చేర్చాలని సుప్రీంకోర్టులో కేసులు వేసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇది గిరిజన తెగల మధ్య విభేదాలు రేకెత్తించే రాజకీయ కుట్ర అని విమర్శించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే సుప్రీంకోర్టు కు నివేదికలు, జీవోలు సమర్పించి లంబాడీల ఎస్టీ హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు, కుల సంఘాలు, ప్రజాసంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్య మానికి దిగుతామని హెచ్చరించారు.లంబాడీలు తమ భాష, సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, ఆచారాలను రక్షించుకోవాలని, ఒకే జాతిని విభజించి చూపించే ప్రయత్నాలను తిప్పికొట్టాలని నాయకులు పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో గుగులోతు తిరుపతి నాయక్, భూక్యా తిరుపతి నాయక్, గుగులోతు రాజు నాయక్, గుగు లోతు లక్ష్మతి నాయక్, లకావత్ రవి నాయక్, సంతోష్ రాథోడ్, రాజు నాయక్ తదితర గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు

## - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలో మౌలిక వసతులు కల్పన పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల పట్టణ 9వ వార్డులో 1 కోటి 25 లక్షలతో సిసి రోడ్డు డ్రైనేజీ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో మౌలిక





వసతులు కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందనీ,1 కోటి 50 లక్షలతో రామాలయం నుండి కెనాల్ వరకు రోడ్డు పురుద్ధరణ చేయటం జరిగిందన్నారు.ధరూర్ క్యాంప్‌లో నూతనంగా రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్ ట్రైనింగ్ సెంటర్, ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం జరుగుతున్నాయనీ తెలిపారు. పట్టణంలో ప్రతి మైదానంలో బాస్కెట్ బాల్, వాలి బాల్ కోర్టులు, ఓపెన్ జిమ్‌లు, పార్కులు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ప్రభుత్వం విద్య వైద్యనికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని, రాష్ట్రంలోనే అత్యధిక డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం జగిత్యాలలో చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.రాష్ట్రంలోనే 141 మున్సిపాలిటీలలో అత్యదిక నిధులు జగిత్యాలకు మంజూరు అయి జగిత్యాల అభివృద్ధిలో ముందుకు దూసుకు వెళ్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ ఓద్ది శ్రీలత రామ్మోహన్ రావు,అడువల లక్ష్మణ్, మాజీ రామాలయ ఛైర్మెన్ బ్రహ్మాండబెరి నరేష్, ఎఈ శరన్, గౌరీశెట్టిహరీష్, బాలే శంకర్, సాగర్ రావు, నాయకులు, అధికారులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ భద్రత విషయంలో బాధ్యతగా వ్యవహరించండి

## - గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయం, రవాణా, వినియోగం నేరం

## - 'ఖని' ఏసీపీ మడత రమేష్

**సూర్య-గోదావరిఖని**

సంఘ వ్యతిరేక ప్రవర్తన కలిగి ఉన్న వారిని గుర్తించి పోలీసులకు సమాచారం అందించాలని,అలాంటి వారి విషయంలో కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని, సమాజ భద్రత విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ సూచించారు. రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్ ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని రాంనగర్, సీతానగర్, మల్లికార్జున్ నగర్, కృష్ణ, లెనిన్ నగర్, 2ఏ మోరి, ఆర్.సి.ఓ.ఏ క్లబ్ ప్రాంతలలో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం జరిగింది. ఏసిపి రమేష్, టౌన్ సిఐ ఏ.ఇంద్రసేనాడ్డి ఆధ్వర్యంలో 8 పోలీసు బృందాలు ఏక కాలంలో ప్రతి ఇంటిని సోదా చేసి అనుమానాస్పద వ్యక్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించగా, ఎలాంటి ధ్రువపత్రాలు లేని వాహనాలు సిజ్ చేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఏసిపి మాట్లాడుతూ ప్రజల సంరక్షణ, అప్రమత్తత కోసం పోలీసులు నిరంతరం పనిచేయడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగం, అనారోగ్యం,



వృద్ధాప్యం వంటి అవాంఛనీయ పరిస్థితుల్లో ఉన్నవారికి తమ వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది తెలిపారు. ఇతర రాష్ట్రాల, ప్రాంతాల నుండి వచ్చి కూలి పని చేసుకునే వారికి విషయంలో అప్రమత్తంగా ఉండాలని, కిరాయికి ఇండ్లు ఇచ్చే వారు వారి పూర్తి వివరాలు, ఎక్కడ నుండి వచ్చారు, గతం లో ఎక్కడ ఉన్నారు, వారి కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ వివరాలు తెలుసుకున్న తర్వాతే అద్దెకు ఇవ్వాలని సూచించారు. కొంతమంది మద్యం, గంజాయి వంటికి వాటికి అలవాటు పడి, యువత ను సైతం చెడు అలవాట్లకు బానిసలుగా మార్చే అవకాశం ఉందని వారి విషయంలో జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి అక్రమ రవాణా చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, వారితో పాటు గంజాయి అమ్మే వారి పై, సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఎవరైన గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. ముఖ్యంగా యువత ప్రవర్తన, స్నేహాలు, కదలికలు, సెల్ ఫోన్ లో చెడు వీడియోలు చూస్తున్నారా, ఏమైనా ఆన్లైన్ గేమ్స్ ఆడుతున్నారా అనే విషయాలను తల్లిదండ్రులు నిత్యం గమనిస్తూ ఉండాలని చెప్పారు. అదేవిధంగా వాహనాలు నడిపేవారు కచ్చితంగా ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలను దగ్గర ఉంచుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, యువత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సమాజ భద్రత కు సహకరించాలని ఏసిపి కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లు ఏ.ఇంద్రసేన రెడ్డి, రవీందర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఎస్సై రమేష్, భూమేష్, అనూష, టీజీఎస్పి ఎస్ఐలు నవీన్, రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో

# మిలాద్ ఉన్ నబీ సందర్భంగా వక్తలతో మహమ్మద్ ప్రవక్త సందేశం

## - ప్రవక్త మార్గం.. అనుసరణీయం - సెప్టెంబర్ 25 వరకు 'ప్రవక్త జన్మదిన మాసోత్సవాలు'

## - నెల రోజుల పాటు వివిధ కార్యక్రమాలు - జమాతే ఇస్లామీ హింద్(జేఐహెచ్) నిర్వాహకులు

**సూర్య కరీంనగర్**

జమాతే ఇస్లామీ హింద్(జేఐహెచ్) కరీంనగర్ ఆధ్వర్యంలో 'ప్రవక్త మహ్మద్(స) జన్మదినం', 'మిలాద్-ఉన్-నబీ'ని పురస్కరించుకొని, ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 25 వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు మహ్మద్ నయీముద్దీన్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండి తాజ్, సమద్ నవాబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ నయీమొద్దిన్ మాట్లా డారు. ఉత్తమ సమాజం, సామాజిక రుగ్మతలను రూపుమాపడం, ఇహ-పరలోకాల సాఫల్యం కోసం ప్రవక్త మహ్మద్(స) బోధనలు ఎంతో దోహదపడుతాయని చెప్పారు.



ప్రవక్త మహ్మద్? సల్లల్లాహు అలైహి వసల్లం) "అందరివాడు" అని, ఆయన కేవలం ఒక వర్గానికి కాకుండా సమస్త మానవాళికి మార్గదర్శకంగా పంపబడ్డారని, ఆయన కరుణ, దయ అందరిపట్ల సమానంగా ఉంటాయని, ఆయన బోధనలు అన్ని వర్గాల ప్రజలకూ వర్తిస్తాయని, ఆయన దయాదృష్టి అంతరిక్షం నుండి భూమి వరకు, ఆదం నుండి ప్రళయం వరకు అందరిపట్ల సమానంగా ఉం టుందని పేర్కొన్నారు. ఆయన రహతుల్ ఆల మీన్ అని చెప్పారు. ప్రవక్త కేవలం ముస్లింలకే హితబోధ చేయలేదని, మానవులందరికీ ఆయన మార్గనిర్దేశం చేశార న్నారు. సమసమాజం ఆయన చేసిన కృషి అందరికీ అనుసరణీమన్నారు. ప్రవక్త బోధనలను సమాజంలో విస్తరింపజేసేందుకు జమాతే ఇస్లామీ హింద్‌విశేష కృషి చేస్తున్నదని అన్నారు. ప్రవక్త చరిత్ర, బోధనలు, సమాజం కోసం చేసిన కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు జేఐహెచ్ ఆధ్వర్యంలో క్యాడర్ మీట్, వివిధ పాఠశాలలు, కాలేజీల్లో పోటీలు నిర్వహించడంతో పాటు 'చెడు నిర్మూలన' అనే అంశంపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకు నిర్ణయించినట్టు వివరించారు. ఈ కార్యక్ర మంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు సోహెబ్ అహ్మద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి షేక్ ఇసాఖ్ అలీ, కో కన్వీనరగ్ అమ్మర్ లతీఫీ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్‌ను కలిసిన మందమర్రి జిఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ కార్మిక శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిని మందమర్రి జిఎం నలజాల రాధాకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. మందమర్రి ఏరియా యొక్క స్థితి గతులను మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి జీఎం వివరించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 10 మంది లబ్ధిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 3 లక్షల 90 వేల రూపాయల విలువగల సీఎం సహాయనిది చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఎమ్మెల్యే.

# హెల్పింగ్ హ్యాండ్స్...

## - రూ.61,500/- ఆర్థిక సహాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండల కేంద్రంలోని హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు రూ.61,500/- జమా చేశారు. మహమ్మద్ ఖాదీర్-సాదేఖలకి కుమారుడు పుట్టుకతోనే గుండె, లివర్ పనితీరు సరిగా లేక సుమారు 3 లక్షలు వైద్య ఖర్చు చేశారు. ఈ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన హెల్పింగ్ హాండ్స్ సభ్యులను ఎస్ఐ కొట్టే ప్రసాద్ అభినందించారు. ఈ ఆర్థిక సహాయంను ఎస్ఐ కొట్టే ప్రసాద్ చేతుల మీదుగా అందించారు.

# భీమేశ్వరాలయనికి వచ్చే భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి

## - ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలి

## - జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**సూర్య, వేములవాడ**



శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధమైన భీమేశ్వరాలయనికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై అధికారులతో కలిసి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రతా చర్యలు పటిష్టం చేయాలని,వివిధ ప్రాంతాల నుండి వచ్చే వాహనాలకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో క్యూ లైన్స్, విఐపి దర్శనం, కోడె మొక్కుల దర్శనం,వీఐపీ రోడ్డు, పార్కింగ్ స్థలాలు, భక్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి భక్తుల రాకపోకలు సాఫీగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు, ఈఈ రాజేష్, డీఈ మైపాల్ రెడ్డి, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఏఈ నాగరాజ్, ఆలయ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సూర్య, వీణవంక**

ఈనెల 9వ తేదిన కేశవపట్నం మండలం గద్దపాక గ్రామానికి చెందిన నిమ్మరాజు అను వ్యక్తి రాత్రి సమయంలో లేచి నిద్ర మత్తులో నీళ్ల తాగు తుండగా కాలు జారి పడటంతో తలకు తీవ్ర రక్త స్రావం జరిగింది. వెంటనే కుటుంబ సభ్యులు హన్మకొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఫలితం లేకపోవడంతో అక్కడి నుండి హైదరాబాద్ గాంధీ ఆసు పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి భార్య కేశవపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# ఇంటింటికి సంక్షేమ పథకాలను తీసుకెళ్దాం

## - డివిజన్లలో మీరే కథానాయకులై పనిచేయండి - ప్రతి ఇంటికి వెళ్ళండి,సంక్షేమ పథకాలు వివరించండి
## - కార్పొరేషన్ పై కాంగ్రెస్ జండా ఎగరేద్దాం - నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**




ప్రతి ఇంటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ప్రజాపాలనను పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ యొక్క చిత్తశుద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపల్ కార్పోరేషన్ పై కాంగ్రెస్ జండా ఎగురవేయాలని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన నగర కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో డివిజన్ల అధ్యక్షుల కు,ఇంచార్జిలకు నగర కాంగ్రెస్ నాయకులకు పలు విషయాలపై దిశా నిర్దేశం చేశారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పిసిసి అధ్య క్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో ప్రభుత్వం మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షే మం కోసం నిరంతరం కృషి చేస్తుందని కరీం నగర్ లో ఉమ్మడి జిల్లా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అదేవిధంగా డిసిసి అధ్యక్షుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ కరీంనగర్ ను ఆనుకొని ఉన్న చొప్పదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యంతో పాటు అందరి పర్యవేక్షణలో కరీంనగర్ కార్పోరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని దీంట్లో ఎటువంటి సందేహం లేదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.స్థానిక నాయకులు డివిజన్లలో కథానాయకులై పని చేయాలని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా చూడా లని ప్రతి ఇంటిని టచ్ చేయాలని నగరంలో భూమి ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే అవకాశం ఉందని డబుల్ బెడ్రూం ఇండ్లు అర్హు లకు దక్కేలా చూడాలని బతుకమ్మ చీరలు పంపిణీ లో భాగస్వామ్యం కావాలని నరేందర్ రెడ్డి సూచించారు.పార్టీ కోసం కష్టకాలంలో పనిచేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని అందుకు నేనే ఉదాహరణ అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కార్పోరేటర్ టికెట్లు ఎవ్వరికి ఇవ్వాలో అధిష్టానం చూసుకుంటుందని ఆది ఏఒక్కరి చేతిలో ఉండదని నరేందర్ రెడ్డి అన్నారు.అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎవ్వరమైనా పార్టీ సిద్ధాంతాల ప్రకారం నడుచుకోవలసిందే అని మేము ఎన్నికల్లో పోటీ చేసినప్పటికి పార్టీ పదవులలో ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేయాల్సిందే అని నాకు ఎటువంటి గ్రూపులు లేవని అందరితో కలిసి నా శక్తి మేరకు పని చేస్తానని అన్నారు.మాజీ శాసన సభ్యుడు ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ పార్టీలో పని చేసిన వారికి అక్కడక్కడ పోటీ చేసే అవకాశం రాకపోయినా వారికి తగిన ప్రాధాన్యత ఇచ్చి వేరే రకంగా పార్టీ అయినా అవకాశం కల్పిస్తుందని నేను నలభై ఏళ్లుగా గమనిస్తున్నానని అన్నారు.ఈ సమావేశంలో పలువురు డివిజన్ల భాధ్యులు మాట్లాడుతూ కొంతమంది అధికారులు కనీస సమాచారం ఇవ్వడం లేదని మాజీ కార్పొరేటర్లు చెప్పినట్టే వింటున్నారని నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు.ఈ సమావేశంలో సెల్స్ అధ్యక్షులు ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,సమద్ నవాబ్,లాయక్,జీడి రమేష్,చర్ల పద్మ,ఖమ్రోద్దీన్,ఎలగందుల మల్లేశం,కుర్ర పోచయ్య,అబ్దుల్ రహమాన్ అన్ని డివిజన్ల అధ్యక్షులు,ఇంచార్జులు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలి

## - ఈ నెల 15న మండలంలో అమరవీరుల వర్ధంతి వేడుకలు.
## - హాజరుకానున్న సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి,జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్..

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలో సోమవారం జరగనున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11నుంచి 17వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న భాగంగా ఈనెల 15న జరగనున్న వారోత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చిగురుమామిడిలో విలేకరుల సమావేశంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అమరవీరుల వర్ధంతి కార్యక్రమం,సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.మండలంలో జరగనున్న సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ శాసన సభ్యులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ హాజరవుతున్నారని చెప్పారు. ఇందుర్తి ప్రాంతంలో పార్టీ కోసం ప్రజల కోసం ప్రాణాలర్పించిన గునుకుల జనార్ధన్ రెడ్డి,ముస్కు రాజిరెడ్డి,కూన ముత్తయ్య లతో పాటు అనేకమంది అమరవీరుల వర్ధంతి కార్యక్రమం ఇందుర్తి లో జరుగుతుందని అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా బైకు ర్యాలీ నిర్వహిస్తారని ఈ బైక్ ర్యాలీగా గాగిరెడ్డిపల్లి,సుందరగిరి, చిగురుమామిడి,రేకొండ,బొమ్మనపల్లి గ్రామాల మీదుగా వెళుతూ పార్టీ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్మారక స్థూపాల వద్ద నివాళు లర్పిస్థామన్నారు.అనంతరం మండలం నుండి మందాపూర్ కు వెళ్ళి నిజాం రజాకర్ పోలీసుల ఎన్కౌంటర్లో అనభేరి ప్రభాకర్ రావు తో పాటు మరికొంత మంది అమరులైన వారికి నివాళు లర్పించే కార్యక్రమం ఉంటుందని లక్ష్మారెడ్డి వివరించారు.మండలంలో జరిగే బైక్ ర్యాలీని,వర్ధంతి కార్యక్రమాలను విజయవంతం చేయుటకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని లక్ష్మారెడ్డి కోరారు.

# ఈ నెల 15న కలకత్తాలో పెన్షన్ దారుల మహా ధర్నా

**సూర్య, సెంటినరీ కాలనీ**




ఈ నెల 15న కలకత్తాలో పెన్షన్ దారుల మహా ధర్నా ఉందని సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రీ.నం. 942025) అద్యక్షులు గౌతం శంకరయ్య అన్నారు. ఈ మేరకు సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియం ఎదురుగా ఉన్న తెలంగాణ స్థూపం వద్ద రిటైర్డ్ పెన్షన్ దారుల, రిటైర్డ్ ఉద్యోగులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. రిటైర్డ్ కార్మికులకు మినిమం పెన్షన్ రూ.15 వేలకు పెంచి 3 సంవత్సరాలకు ఒకసారి రివైజ్ చేయాలని డిమాండ్ చేశారు,మెడికల్ కార్డు రూ. 25 లక్షలు లకు పెంచాలని,వైట్ రేషన్ కార్డులు మంజూరు చేయాలని,ఇందిరమ్మ ఇండ్లకు అవకాశం కల్పించాలని కోరారు. ఆల్ ఇండియా కోల్ మైన్స్ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15న కలకత్తా లో మహా ధర్నా చేపట్టిన సందర్భంగా సింగరేణిలోని అన్ని కాలనీలలో, పట్టణాల్లో కూడా నిరసన తెలుపడానికి నిర్ణయించడం జరిగింది కావున ప్రతి రిటైర్డ్ కార్మికుడు కూడా నిరసన లో పాల్గొని విజయవంతం చేయగలరు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వేగోలం మల్లయ్య, చెల్కల.జవహర్ కార్యదర్శి పట్నం సత్యనారాయణ,పాముల శేషగిరి,కొలిపాక సత్తయ్య,తోట మొండయ్య, జగదీశ్,రంగిశెట్టి వెంకన్న,శ్రీనివాస్ రెడ్డి,పిండి సదానందం,వెంకటేశ్వర్లు,చిట్టవేన రాజేశం, ఐలయ్య,కొండ సమ్మయ్య, మహేందర్,సంజీవరెడ్డి, సలీం,సంపత్,తాటి శంకరయ్య,మోర్ దేవయ్య, తీగల భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు 6వేల పెన్షన్ తక్షణమే అమలు చేయాలి

## - వికలాంగుల జిల్లా అధ్యక్షులు వెల్మ బాపురెడ్డి

**సూర్య, చొప్పదండి**



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగ పెన్షన్ 4000 రూపాయల నుండి 6000 రూపాయలకు పెంచి ఇవ్వాలని వికలాంగుల జిల్లా అధ్యక్షులు వెల్మ బాపురెడ్డి డిమాండ్ చేశారు.అలాగే వితంతు,వృద్ధాప్య, గీత,నేత, బీడీ కార్మికుల ఆసరా పెన్షన్లు 2000 నుండి 4000 వరకు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని గుర్తు చేశారు.రాష్ట్రంలో ఉన్న 40 లక్షల మందికి ఆసరా పెన్షన్ పెంచి న్యాయం చేస్తానని ఇంతవరకు పెంచకుండా మా పై వివక్ష చూపుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆసరా పెన్షన్ పెంచి న్యాయం చేయాలని, లేని పక్షంలో ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆసరా పెన్షన్ దారులు కలిసి ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. అధికారం లోకి వచ్చి 22 నెలలు పూర్తి అయిన కొత్త ఆసరా పెన్షన్ మంజూరు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.ఈ నెల 15న జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్ కార్యాలయల ముందు ఆసరా పెన్షన్ దారుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేస్తామని, కార్యక్రమానికి ప్రజా సంఘ నాయకులు,మహిళలు, ఆసరా పెన్షన్ దారులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని బాపురెడ్డి విజ్ఞప్తి చేశారు.

# తుల కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం మోట్లపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుల మనోహర్ రావు మామ రాపోలు లక్ష్మణ్ రావు ఇటీవల మృతి చెందారు. కాగా వారి కుటుంబాన్ని హన్మకొండలో మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు.శుక్రవారం రాత్రి హన్మకొండకు వెళ్లిన మంత్రి శ్రీధర్ బాబు మనోహర్ రావు తో పాటు లక్ష్మణ్ రావు సతీమణి సరోజన, కుమారుడు సతీష్ ,కోడలు శ్వేత లను పరామర్శించి, లక్ష్మణ్ రావు చిత్రపటానికి పుష్పాలు అర్పించి నివాళి అర్పించారు,

# అక్రమంగా నిలువ ఉంచిన పిడిఎస్ రేషన్ బియ్యం ను పట్టుకున్న ఎస్సై రమాకాంత్

**సూర్య బోయినపల్లి..**

బోయినపల్లి మండల కేంద్రంలోని ఒక పాత ఇంట్లో అక్రమంగా నిలువ ఉంచిన పిడిఎస్ రైస్ ఉన్నట్లు శనివారం నమ్మదగిన సమాచారం మేరకు వెళ్లి పిడిఎస్ రైస్ సీజ్ చేసినట్టు తెలిపారు. పెద్దగంటి అంజయ్య తండ్రి ఎల్లయ్య, గ్రామం కొండపూర్ మండలం కొనరావుపేటకు చెందిన వ్యక్తి నీ పట్టుకొని అతని పైన కేసు నమోదు చేసి రేషన్ బియ్యం సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 924 కేసుల పరిష్కారం

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ కోర్ట్ లో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో 924 కేసులకు పరిష్కారం లభించింది. ఈ లోక్ అదాలత్ లో హుజురాబాద్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి పిబి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ క్షణికావేశంలో మనం పద్ధతులు మర్చిపోతామని, తొందర పాటు వల్ల నేరం జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. అన్ని సమస్యలకు మూలం తొందర పాటు అని, రాజీ మార్గమే రాజా మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పద్మ సాయి శ్రీ, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వీణా ప్రణతి, స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ టి. ఈశ్వరయ్య, హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్, ఏసిపి మాధవి, అదనపు పబ్లిక్ పాసిక్యూటర్ ఎన్. రామ్ ఉపేందర్, ఏజిపి జి. శ్రీనివాస్, ఏ. వెంకటేశ్వర్ రావు, సిఐ కరుణాకర్, పలువురు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# కవితక్క నాయకత్వంలో జాగృతి బలోపేతం

**సూర్య కరీంనగర్**



కవితక్క నాయకత్వంలో జాగృతిని బలోపేతం చేయాలని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి కవితక్క నాయకత్వం అవసరమని, ఆమె ఇచ్చే ప్రతి ఆదేశాన్ని పాటిస్తూ జాగృతి బలోపేతం కోసం కృషి చేయాలని నిర్ణయించారు. శనివారం కరీంనగర్‌లోని హెూటల్ తారక హాల్‌లో జాగృతి జిల్లా అధ్యక్షుడు జాడి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకులు, జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి రాష్ట్ర అభివృద్ధి వరకు కవితక్క పాత్ర ఎంతో కీలకమని, భవిష్యత్తులో కూడా ఆమె నాయకత్వం రాష్ట్రానికి అవసరమని పేర్కొన్నారు.జాడి శ్రీనివాస్ మాట్లాడుతూ జాగృతి సంస్థ గతంలో అనేక ప్రజా చైతన్య కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జాగృతి యువజన విభాగం అధ్యక్షుడు విష్ణు, మహిళా విభాగం అధ్యక్షురాలు శివరాణి, డాక్టర్ అరుణ శివరాం, కంజర్ల రేణుక, సంగీత రెడ్డి, మ్యకల తిరుపతి, శ్రీరాముల రమేష్, కనకయ్య, గండ్ల చంద్రశేఖర్, రంగరవేణి లక్ష్మణ్, యాసీన్ ఎండి రజి, గుడేల్లి తిరుపతి, పూసాల సదానందం, గర్షకుర్తి విద్యాసాగర్, శివప్రసాద్, కొండ రవి యదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో రాజకీయ జోక్యం తీవ్రంగా పెరిగింది

## - అందుకే స్ట్రక్చర్ మీటింగ్‌ను బహిష్కరించాం - ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం తీవ్రంగా పెరిగిందని, అందుకే హైదరాబాద్‌లో నిర్వహించే స్ట్రక్చర్ మీటింగ్ ను బహిష్కరించామని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు అన్నారు. సెంటినరీ కాలనీ లోని కేవిఎల్ మహేంద్ర భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సంవత్సర కాలంగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి తో పలు కార్మిక సమస్యల పై రెండు సార్లు డైరెక్టర్ (పా), ఒకసారి సంస్థ సిఅండ్ఎండితో పలు అంశాల మీద చర్చ చేసి సత్వరమే కీలక నిర్ణయాలు తీసుకుని వాటిని అమలు పరుస్తామని హామీ ఇచ్చిన యాజమా న్యం ఇప్పటికీ ఆ సమస్యల పట్ల సర్క్యూలర్ జారీ చేయకుండా జాప్యం చేస్తున్నారన్నారు. మితిమీరిన రాజకీయ జోక్యం తో కార్మిక సమస్యలను పక్కదారి పట్టించడం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మీటింగ్ లో మారుపేర్ల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం వాటి అమలకు అడ్వకేట్ జనరల్ తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని దాట వేస్తూ కనీసం సమస్య పరిష్కారం కోసం సర్క్యులర్‌లు కూడా ఇవ్వకుండా బాధిత కార్మికులను మోసం చేస్తున్నట్లు తెలిపారు. సొంత ఇంటి పథకం కింద కమిటీ వేసి విధివిధానాలు ప్రకటించి అందుకు అనుగుణంగా అమలు పరుస్తామని తెలిపిన యాజమాన్యం కనీసం కమిటీ లో సభ్యులను కూడా ఇంతవరకు ఏర్పాటు చేయలేదని అన్నారు. మెడికల్ బోర్డు విషయంలో ఏసీబీ విచారణ పేరుతో మెడికల్ బోర్డు నిర్వహించకుండా కార్మికుల పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎప్పటిలాగే యధావిధంగా బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు. వాస్తవ లాభాలు ప్రకటించి అందులో 35 శాతం కార్మికులకు లాభాల వాటా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు, సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, బ్రాంచ్ కార్యదర్శి ఎంఆర్ సి.రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి కిరణ్, సహాయ బ్రాంచ్ కార్యదర్శి డిటి రావు, బ్రాంచ్ ఆర్గనైజ్ సెక్రటరీ మల్లేష్, రంజిత్, సి.హెచ్.పి ఫిట్స్ సెక్రటరీ గంధం శీను, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ఎన్. రమేష్, ఏఎల్ పి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ శ్రీనివాస రెడ్డి, కేత శీను, ఓసీపీ-2 అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సంపత్, ఏం.సురేష్, మైన్స్ కమిటీ మెంబర్స్ శివ, సురేందర్, సోషల్ మీడియా ఇంచార్జ్ పరిపూర్ణ, టి. మొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కోనరావుపేటలో బీజేపీ సేవా కార్యక్రమం

## - ప్రతి ఒక్కరు దేశీయా ఉత్పత్తులను ప్రోత్సహించాలి - బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో బిజెపి సేవ పక్షం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈరోజు సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాలన్నింటిలో స్వేచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. సెప్టెంబర్ 17న ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా వేములవాడలో రక్తదాన శిబిరం, సెప్టెంబర్ 18న స్వచ్ఛ భారత్, సెప్టెంబర్ 25న మొక్కల నాటకం, అక్టోబర్ 2న లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే కార్యకర్తలు దేశీయ ఉత్పత్తులను, ముఖ్యంగా ఖాదీ వస్త్రాలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రేగుల సంతోష్ బాబు హాజరు కాగా బిజెపి నాయకులు అయనకు శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, సేవ పక్షం కన్వీనర్ చీకటి మధు, కో కన్వీనర్ పాలకుర్తి శ్రీనివాస్ వేల్పుల తిరుపతి, మాజీ సర్పంచ్ జిన్నా అనిల్, బీజేపీ ఉప అధ్యక్షులుఎడ్ల సుధాకర్, చింతల పరుశురాం సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎక్కలదేవి జలందర్, జింక వెంకటి, మోతుకు మోహన్, నేరెళ్ళ లింబయ్య, దుర్గం తిరుపతి, జితేందర్ రెడ్డి, బొంగు రవి, జెట్టి విజయ్, షోమిశెట్టి నాగరాజు, దండు శంకర్, యశోద రాజు, కదర్ల వికాస్, లంబ వేణు, మంగళంపల్లి తిరుపతి, కిషన్, పర్శరాములు, సురేష్, జిన్నా రమేష్, తీగల జయశ్రీ, పొన్నం మహేష్, దుర్ల శంకర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

**సూర్య, కోనరావుపేట**



కాంగ్రెస్ పార్టీలో పలువురు బిఆర్ఎస్ నాయకులు చేరారు.

కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ అబ్బసాని శంకర్ గౌడ్, ధర్మారం గ్రామానికి చెందిన కొలనూర్ ప్యాక్స్ డైరెక్టర్ ఇప్ప రాములు, మరిమడ్ల మాజీ సర్పంచ్ మాట్ల అశోక్, మాజీ వార్డ్ సభ్యులు బొడ్డు కిషన్ తో పాటు మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి వాటిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య, మార్కెట్ డైరెక్టర్లు వెంగలి వెంకన్న, ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లింబయ్య, ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గొట్టే రుక్మిణి, జిల్లా నాయకులు నాలుక సత్యం, గోపాల్, శంకర్, అతికం శ్రీనివాస్, వెలిశాల శ్రీనివాస్, గంగుల ఎల్లయ్య, జాప నాగయ్య, అసరి అంజయ్య, శివరాత్రి శ్రీనివాస్, భాస్కర్ రావు, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది

**సూర్య, బోయిన్పల్లి**



మండలం మాన్వాడ గ్రామంలో కామ్రేడ్ జోగినపల్లి ఆనంద రావుకి జిల్లా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి ము సం రమేష్ మాట్లాడుతూ తెలం గాణ సాయుధ రైతంగా పోరాట యోధులు, కామ్రేడ్ జోగినిపల్లి ఆనంద రావు, బద్దం ఎల్లారెడ్డి, చిట్యాల ఐలమ్మ, సింగిరెడ్డి భూపతిరెడ్డి, కర్రోల నరసయ్య, ఇలా ఎంతోమంది యోధులు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా, దోపి డీకి వ్యతిరేకంగా, అంటరానితనానికి వ్యతిరేకంగా, కుల వివక్షకు వ్యతిరేకం గా, ఇలా అనేక పోరాటాలు చేసి పేద ప్రజలకు అండగా నిలబడ్డ కమ్యూ నిస్టు యోధులు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి ముసం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ, జవాజి విమల, జిల్లా కమిటీ సభ్యులు గురుజల శ్రీధర్, సురం పద్మ, జిల్లా సిపిఎం పార్టీ నాయ కులు రమంచ అశోక్, గీసా బిక్షపతి, సంఘం దేవయ్య పాల్గొన్నారు.

# బాదిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్...


**సూర్య, రామడుగు**



రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామానికి చెందిన రేణికుంట అజయ్ (సింగర్ డాన్స్ మాస్టర్) తండ్రి రేణికుంట పోచయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి పోచయ్యచిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రేణికుంట హరీష్ దుర్గయ్య నాయకులు పుదూరి మల్లేశం ఎడవల్లి పాపిరెడ్డి వేల్పుల హరికృష్ణ దాసరి అరుణ్ కుమార్ పురాణం రమేష్ దాసరి శంకరయ్య దాసరి రమేష్ రేణికుంట శ్రావణ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ ఫరక్కా పవర్ స్టేషన్‌లో ఐఎన్ టీయుసీ ఘన విజయం

**సూర్య-గోదావరిఖని**



పశ్చిమ బెంగాల్‌లోని ఎన్టీపీసీ ఫరక్కా సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ లో శుక్రవారం జరిగిన వెరిఫికేషన్ ఎన్నికల్లో ఐఎన్‌టియుసి జాతీయ నాయకులు బాబర్ సలీం పాషా ఆధ్వర్యంలో ఐఎన్ టీయుసీ ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో 62.5 శాతం ఓట్లు సాధించి ఘన విజయానికి కృషి చేసిన బాబర్ సలీం పాషాను పలువురు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం బాబర్ సలీం పాషా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కొండ్ర వెంకటేష్, అంతర్గాం గోపి, మాదాసు రవీందర్, బూపెల్లి మల్లేష్ బాబర్ సలీం పాషాకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆస్తి వివాదాన్ని పరిష్కరించాలని ఆందోళన

**సూర్య, హుజురాబాద్**



ఉమ్మడి ఆస్తిలో తన వాటా డబ్బులు ఇవ్వకుండా సోదరులు తనని ఇబ్బంది పెడుతున్నారని, తనకు డబ్బులు ఇవ్వకుంటే ఆత్మహత్య శరణ్యమని శనివారం హుజురాబాద్ పట్టణంలో పురుగుల మందు డబ్బాతో దాసరి సదానందం అనే వ్యక్తి ఆందోళన చేపట్టాడు. సదానందం ఆందోళన విషయం తెలుసుకున్న పోలీసులు ఆయనను ఆత్మహత్య చేసుకోకుండా అడ్డుకొని సోదరుల నుండి డబ్బు ఇప్పిస్తామని చెప్పి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ తన సోదరులు దాసరి రాజయ్య, సుదర్శన్‌లు తనకు సోదరులని, ఉమ్మడి ఆస్తి విక్రయించగా తనకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, తన కూతురు వివాహం ఉన్నందున తన డబ్బులు ఇవ్వమంటే తన అన్నదమ్ములు ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. దీంతో తాను ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డట్టు ఆయన తెలిపారు. కాగా పోలీసులు ముగ్గురు అన్నదమ్ములను పిలిపించి సమస్య పరిష్కారం చేస్తున్నారు.

# డిపార్ట్మెంటల్ స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులకు కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా రీజినల్, కంపెనీ, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, శర్వాన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్యతో పాటు ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.వి. కృష్ణయ్య 19వ వర్ధంతి కార్యక్రమం

**సూర్య, గన్నేరువరం**



సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే, సీపీఐ ఎంఎల్ కేంద్ర కమిటీ సభ్యుడు అమరుడు కామ్రేడ్ ఎన్.వి. కృష్ణయ్య 19వ వర్ధంతి కార్యక్రమం బీహార్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో పీకే సాయి, AIFTU (NEW) జాతీయ నాయకులు, కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మూడం మల్లేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి భామండ్ల రవీందర్, సోమిశెట్టి దశరథం, రైతు కూలీ సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈర్ల పైడి, కత్తుల మారుతి, ఐలయ్య, భూమా అశోక్, కుమారస్వామి గౌరయ్య, మహిళా సంఘ రాష్ట్ర కార్యదర్శి శ్రీలత, సభ్యులు సంగీత తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

## - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



పెన్షనర్ల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన జగిత్యాల జిల్లా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ సంఘ కార్యవర్గం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని కలిసి పుష్పగుచ్ఛము అందించి పరిచయమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్షనర్లు సమాజ మార్గదర్శకులని,వారి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళతానన్నారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న హరి ఆశోక్ కుమార్,హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్ ,గౌరిశెట్టి విశ్వనాథం,ఎం.డి.యాకూ బ్,తదితరులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా కార్యదర్శి పి.సి.హన్మంత్ రెడ్డి,సహాయ అధ్యక్షుడు బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి. యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి సయ్యద్ యూసుఫ్,సంయుక్త కార్యదర్శులు దిండిగా లవితల్,కట్టగంగాధర్,ఎం.డి.ఇక్బాల్,జాఫర్,యాకూబ్ హుస్సేన్,మల్యాల అధ్యక్షుడు ఎం.డి. యాకూబ్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,రాయికల్ అధ్యక్షుడు వై.వేణుగోపాల్ రావు,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, పాల్గొన్నారు.

# ఊరు ఊరున వాడవాడన బొడ్డెమ్మ పండుగ

**సూర్య చిగురుమామిడి.**



చిగురుమామిడి తెలంగాణ ప్రాంతంలో బొడ్డెమ్మ పండుగకు ఒక ముఖ్యమైన ప్రాధాన్యత ఉన్నది. బతుకమ్మ పండుగకు ముందుగా బాలికలు ఆడుకునే పండుగె ను బొడ్డెమ్మ పండుగ అంటారు. మండలంలోని 17 గ్రామాలలో వాడవాడలో బొడ్డెమ్మ పండుగ ఘనంగా మహిళలు బాలికలు, అమ్మాయిలు, శనివారం ఘనంగా నిర్వహించారు, తెలంగాణ ప్రాంతంలో కనిపించే ఈ వేడుకలు గ్రామీణ ప్రాంతంలోని గోచరించడం ఒక ప్రత్యేకత బతుకమ్మ బిడ్డగా బొడ్డెమ్మను కోలుస్తారు భాద్రపద శుద్ధ సప్తమి రోజు నుండి అమావాస్య వరకు 9 రోజుల పాటు బొడ్డెమ్మ పండుగ వేడుకలను జరుపుకుం టారు ఈ సంవత్సరం సెప్టెంబర్ 13వ తేదీ నుండి శనివారం రోజున ప్రారంభమై 21వ తేదీ ఆదివారం వరకు ఈ వేడుకలు జరగనున్నాయి చెక్క పీట పైన పుట్టమన్ను అలాగే చెరువులో తీసుకువచ్చిన మట్టితో ఐదు సోపానాల వరకు వలయకారముగా పేర్చి, ఇంటి ముందుఎర్ర మన్ను తోఅలికి బియ్యపు పిండితో ముగ్గులు వేసి పసుపు కుంకుమలతో అలంక రించి ఆపైన గౌరమ్మను పెట్టి పువ్వులు ఉంచి పూజ చేస్తారు సాయంత్రం వేళలో ఇంటిముందు లేక దేవాలయాల్లో పెళ్లి కాని అమ్మాయిలు బాలికలు ఈ బొడ్డెమ్మను ఆటపాటలతో ఆడుకు ంటారు బతుకమ్మ పాటల వల్లే ఉన్న బొడ్డెమ్మ పేరును జోడిస్తూ వలయాకారముగా తిరుగుతూ లయబద్ధంగా పాడుతూ ఆనందో ఉత్సవాలతో గడుపుతారు బొడ్డెమ్మ బొడ్డెమ్మ,,, కోల్ బిడ్డల ఎందరేకోల్ ఎందరే,,,,,కోల్, అంటూ పాడుతారు 9 రోజులు బొడ్డెమ్మ ఆటలను ఆడి యధావిధిగా చెరువులో నిమజ్జనం చేస్తారు, ఆ తర్వాత బతుకమ్మను పేర్చుతారు ఈ బతుకమ్మ వేడుకల ను పెండ్లి అయినా మహిళలు జోరుగా సంబరంబుగా జరుపుకుంటూ ఉండగా బొడ్డెమ్మ వేడుకలు బాలికలు జరుపుకోవడానికి ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు బొడ్డెమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్న బాలికలకు చక్కటి వరుడు లభిస్తాడన్నది గ్రామీణ ప్రాగాఢ విశ్వాసం,

## షిర్డీ సాయి సన్నిధిలో చొప్పదండి భజన మండలి సేవలు

**సూర్య చొప్పదండి**



చొప్పదండి, కరీంనగర్ షిర్డీ సాయి భజన మండలి ఆధ్వర్యంలో సభ్యులు షిర్డీలోని ప్రధాన సాయి సంస్థాన్ ట్రస్టు ఆహ్వానమేరకు సాయి సన్నీదిలో ప్రత్యేక భజన,పల్లకీసేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగే షిర్డిసాయి భజనమండలి సభ్యులు,సాయి మహిళా సేవా సమితి సభ్యులు షిర్డీ తరలి వెల్లి 2 రోజులు పాటు సాయి సన్నిధిలో సేవలందించి శనివారం తిరిగి వచ్చారు. షిరిడీ వెళ్ళిన వారిలో దండె లింగన్న, లావణ్య దూస రాము, లావణ్య, నలుమాచు చంద్రశేఖర్, పిట్టల రఘు, దండె క్రిష్ణ, జమున, పిట్టల లచ్చన్న, పద్మావతి, మంచికట్ల మల్లేశం, స్వతంత్ర భారతి, కొత్తపెల్లి శ్రీనివాస్, మంజుల , దూస లక్ష్మినర్సయ్య శారద రమేష్, అరుణ, బ్రాహ్మణపెల్లి నాగరాజు, లత, సిరిపురం భూమయ్య, భారతి మంద అంజయ్య, విజయలక్ష్మి చింతల రవి, వెంగళ భూమయ్య, భారతి తదితరులు ఉన్నారు.

## క్రీడాకారులకు దుస్తులు చేరాయి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 డివిజన్ లోని క్రీడాకారులకు దుస్తులు చేరాయి. ఈ దుస్తులను శనివారం ఆర్జీ-2 జీఎం కార్యాలయంలో జిఎం బండి వెంకటయ్య క్రీడాకారులకు అందచేశారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయన్నారు.

### కోల్ ఇండియా లో సింగరేణి సంస్థ కు

## మంచి పేరు తీసుకురావాలి

**-జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కోల్ ఇండియా లో సింగరేణి సంస్థ కు మంచి పేరు తీసుకురావాలని భూపాలపల్లి జిఎం ఏనుగు రాజేశ్వ ర్ రెడ్డి అన్నారు. భూపాలపల్లి ఏరియా రామగుండం -3 లను కలుపుకొని బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ రీజినల్ మీట్ పోటీలను భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఉద్యోగు లు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, క్రీడల గౌరవ కార్యదర్శి శ్రావణ్ కుమార్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, భూపాల పల్లి స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ పాక దేవయ్య, ఆర్జీ-3 స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, న్యాయనిర్ణేతగా జిమ్ సమ్మయ్య, సీఎంఓ ఐఏ ప్రతినిధి నజీర్, ఏఐటీయూసీ ప్రతినిధి ఆసిఫ్ పాషా, ఐఎన్టియుసి ప్రతినిధి హుస్సేన్, శ్రీనివాసరెడ్డి, పాక శ్రీనివాస్, ఆఫీసుద్దీన్, బానోతు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారు జన్మదిన వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**



టీయూడబ్ల్యూజే(ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా గౌరవ సలహాదారులు దాసం కిషన్ జన్మదిన వేడుకలు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజరి శివ,ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పోనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఎండి అఫ్రోజ్,బాసెట్టి హరీష్ ,విజయసాగర్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్,బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్, ఓంకార్ శ్రీనివాస్, రాజశేఖర్, అమ్ముల ప్రవీణ్, శశి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**సూర్య మల్యాల**



మల్యాలమండలంలోని తక్కలపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బండారి లక్ష్మయగౌడ్ భూసారపు పోచమల్లు బండారి శంకరయ్య మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ శనివారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు అలాగే లంబాడి పెల్లి గ్రామానికి చెందిన ఇటి క్యాల రాజన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రవి శంకర్ పరామర్శించారు వారి వెంట మాజీ జెడ్పిటిసి రామ్మోహన్ రావు తక్కలపల్లి మాజీ సర్పంచ్ గొడుగు కుమారస్వామి బిఆర్ఎస్ నాయకులు పాలకుర్తి లక్ష్మణ్ మంద మహేష్ గౌడ్ ఉత్తేం గంగాధర్ పులి సుధాకర్ గౌడ్ మామిడి గంగయ్య అజయ్ దొంతర వేణి శేఖర్ మిట్టపల్లి దశరథం అరుణ్ పోచంపల్లి రాయమల్లు అర్జున్ తదితరులు ఉన్నారు

## సంఘమిత్ర (శివాజీ) మహిళ యూత్ అధ్యక్షురాలిగా నివేదిత రెడ్డి

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణం లోని సంఘమిత్ర(శివాజీ) మహిళ యూత్ అధ్యక్షురాలిగా ఎద్దండి నివేదిత రెడ్డి ఎన్నికయ్యారు. ఇట్టి ఎన్నికల్లో ఉపాధ్యక్షురాలిగా పాతూరి కావ్య రెడ్డి,కోశాధికారిని బోడుగం భావన రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా కొయ్యడి సనజ రెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులుగా పాతూరి వనజరెడ్డి,జిల్లాల భాగ్యరెడ్డి,కుంబాల అక్షర రెడ్డి, నాగిరెడ్డి స్వప్న రెడ్డి,ఎద్దండి మమత రెడ్డి,ఎద్దండి సుష్మిత రెడ్డి,తురగ రోజ రెడ్డి,కుర్మ కవితరెడ్డి,పిన్ రెడ్డి మంజుల రెడ్డి,పటేల్ రమా రెడ్డి,బేతి మానస రెడ్డి లను ఎన్నుకొన్నారు. అనంతరం సంఘమిత్ర (శివాజీ) యూత్ ఆధ్వర్యంలో జరిగే దుర్గాదేవి నవరాత్రోత్సవాలకు సంబంధించిన కరపత్రంను శివాజీ విగ్రహం వద్ద ఆవిష్కరించారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తుగా హిందీ దివస్ వేడుకలు

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ రాయికల్ లో భారత రాజ్యాంగం హిందీని అధికారిక భాషగా స్వీకరించిన రోజున, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న నిర్వహించే హిందీ భాషా దినోత్సవం ఈ సంవత్సరం కూడా ముందుగా ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులలో హిందీ భాషపై ఆసక్తిని,గౌరవాన్ని పెంపొందించేందుకు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు పద్య పఠనం, నాటకాలు,పాటలు,హిందీలో ప్రసంగాలు, నృత్యాలు, ప్రాజెక్టు వర్క్ వంటివి చేయడం జరిగింది. ముఖ్యంగా, విద్యార్థులు తమ హిందీ భాషా జ్ఞానాన్ని ప్రదర్శించడానికి,రోజువారీ జీవితంలో హిందీ భాష వినియోగాన్ని ప్రోత్సహించడానికి ఈ కార్యకలాపాలు దోహదపడ్డాయనీ విద్యార్థులు తెలిపారు.

# సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయండి

**- బిజెపి**

**సూర్య, హుజురాబాద్**




ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు పక్షం రోజుల పాటు బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలను బిజెపి కార్యకర్తలు విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో సేవా పక్షం-2025 పై కార్యశాల జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజు మొదలుకొని అక్టోబర్ 2 గాంధీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వరకు 15 రోజుల పాటు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సేవా పక్షం - 2025 లో భాగంగా సెప్టెంబర్ 17 రోజున నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని అన్నారు. విశ్వకర్మ జయంతి, పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిల సందర్భంగా అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమం ప్రతి బూత్ లో ప్రతి కార్యకర్త మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడతామని అన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు ప్రధాన కుడలి, ఏదైనా దేవాలయాల్లో స్వయంగా కార్యకర్తలు శుభ్రపరిచే కార్యక్రమం చేయాలని కోరారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా ఖాదీ వస్త్రాల ప్రచార కార్యక్రమాలు, మహాత్మ గాంధీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతుల కార్యక్రమంలో భాగంగా జరుపుతామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని, ఈ ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, సేవ పక్షం కన్వీనర్ గంగిశెట్టి ప్రభాకర్, ఎండి. అజార్, తిప్పబత్తిని రాజు, శ్రీనివాస్, రావుల వేణు, వి. చంద్రిక, రాజశేఖర్, వాసు, సంపత్, శశిధర్, వెంకటేష్, కొమురయ్య, రమేష్, పవన్ కుమార్, ఐలయ్య, వెంకటేశ్వర్లు, దేవేంద్ర, మాధవి, స్వర్ణలత, సందీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాకింగ్ ట్రాక్ కోసం ఎమ్మెల్సీకి వినతిపత్రం

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో పట్టణ ప్రజల సౌకర్యార్థం సింథటిక్ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కసుభోజల వెంకన్న ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్‌కు వినతి పత్రం అందించారు ప్రతిరోజు వందలాదిమంది పట్టణ ప్రజలు ఉపయోగించుకుంటున్న జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో స్వచ్ఛందంగా ప్రజలు ఏర్పాటు చేసుకున్న వాకింగ్ ట్రాక్ ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ధ్వంసం అయిపోయింది పలుచోట్ల మట్టి కొట్టుకుపోయి వాకర్స్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అంతేకాక ఈ మైదానంలో క్రీడాకారులు పోలీసు మిలిటరీ శిక్షణకు వెళ్లేవారు ప్రతిరోజు ప్రాక్టీస్ చేస్తారు విశ్రాంత ఉద్యోగులు వృద్ధులు మహిళలు యువతీ యువకులు చిన్నారులు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్న డిగ్రీ కళాశాల మైదానంలో వాకింగ్ ట్రాక్ పర్మినెంట్‌గా ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్సీకి వినతి పత్రం అందించారు దీనికి సానుకూలంగా స్పందించిన బల్మూరు వెంకట్ త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోని ప్రైవేట్ పాఠశాలలు

**- చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తున్న డి.ఈ.ఓ, ఎం.ఈ.ఓ పట్టించుకోవడం లేదని జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు బిజెపి నాయకుడు మొలుమూరు శ్రీనివాస్ ఆరోపించారు. రెండవ శనివారం ప్రభుత్వ నిబంధన ప్రకారం స్కూల్ బంద్ చేయాలి, అయినా కూడా ప్రైవేటు పాఠశాలలు తమ ఇష్టారాజ్యంగా స్కూల్ నడిపించుచున్నారని, అధికారులు నిమ్మకు నీరు తున్నట్టు చూస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటు యాజమాన్యాలు పిల్లల దగ్గర ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని, పిల్లలకు కనీస మౌలిక సదుపాయాలు లేకున్నా క్రీడా ప్రాంగణం టాయిలెట్స్ బాత్రూమ్స్ వారికి సరిపడేవి లేకున్నా కూడా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. స్కూల్ నిబంధనల ప్రకారం ఎస్సీ ఎస్టీ పిల్లలకు ఫీజుల్లో రాయితీ ఇవ్వాలి ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని, ఇదేమిటి అని పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తే మీ దిక్కున కాడ చెప్పుకోండని బెదిరిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల ఆగడాలు పెట్రేగిపోతున్న విద్యాశాఖ అధికారులు మాకు ఏమి సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బిజెపి పక్షాన రామగిరి మండలంలో ఉన్న ప్రైవేటు పాఠశాలల పైన, ఫీజుల పైన స్కూల్ నిబంధన పైన రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, సీనియర్ బిజెపి నాయకుడు మెరుగు శ్రీకాంత్ పాల్గొన్నారు

## ఉల్లాసంగా ఉత్సాహంగా పారమిత ఉపాధ్యాయుల రంగేళి సాంజ్ వేడుకలు

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ పట్టణ శివారులోని మహాలక్ష్మి కన్వెన్షన్లో సుమారు 700 మంది పారమిత ఉపాధ్యాయులు "రంగేళి సాంజ్" అనే పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పారమిత పాఠశాలల ఉపాధ్యాయులందరూ వివిధ నృత్యాలతో, పాటలతో, ఉపన్యాసాలతో, నాటికలతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఈ. ప్రసాద రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధననే కాకుండా నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఉల్లాసవంతమైన జీవితాన్ని గడపడానికి అప్పుడప్పుడు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. పారమిత గత 30 సంవత్సరముల నుండి ఇలాంటి కార్యక్రమాన్ని చేపడుతూ వారి మనసులలో ఆనందాన్ని నింపుతున్నామని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులు తమను తాము మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, రాకేశ్, ప్రాచీ, వి.యు.యం.ప్రసాద్,వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, శ్రీకర్, గోపీకృష్ణ, శర్మిష్ఠ,కవితాప్రసాద్,సమన్వయ కర్తలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగాలో ఛాంపియన్గా నిలవాలి

**- జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ సింగ్**

**సూర్య కరీంనగర్**




ఈనెల 14న నల్గొండ జిల్లాలో జరిగే 12వ సీనియర్స్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్షిప్లో కరీంనగర్ జిల్లా యోగా క్రీడాకారులు ఛాంపియన్గా నిలవాలని కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. శనివారం స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో జిల్లా జట్టుతో ఫొటో ప్రోగ్రాం సందర్భంగా ఇటీవల జిల్లాకు ఎంపికైన యోగా క్రీడాకారులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి లో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు జిల్లా నుండి అత్యధిక క్రీడాకారులు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఇట్టి పోటీలకు వివిధ ఏజ్ కేటగిరీలలో ఎంపికైన వారిలో పురుషుల విభాగంలో కె.నామన్ ఆర్య, సిహెచ్. శ్రీధర్, పి. స్వరూప చారి, ఎల్. కోటేశ్వరరావు, మహిళల విభాగంలో పి. లహరిక, టి. లక్ష్మీ తేజ, బి. ప్రవళిక, శ్రీనిధి, బి. నిర్మల, జే. ఆమని, ఆర్. మనీషా, బి. సమత, ఎన్. శైలజ, ఎం. రమాదేవి, పి. సుగుణ, కోచ్ మేనేజర్లుగా జి. రామకృష్ణ, పి. మల్లేశ్వరిలు పాల్గొంటున్నారని తెలిపారు. క్రీడాకారుల ఎంపిక పట్ల కరీంనగర్ డి వై ఎస్ ఓ వి. శ్రీనివాస్, జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, యోగ కోచులు వి. కిష్టయ్య, జి. రామకృష్ణ, పి. మల్లేశ్వరి, ఏ ఆనంద కిషోర్, కెసారం తిరుపతి తదితరులు క్రీడాకారులను అభినందించారు.

## న్యాయవాదులు, పోలీసుల పరస్పర సహకారంతో లోక్ అదలత్‌లు విజయవంతం...

**- లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు**

**సూర్య మెట్‌పల్లి**




న్యాయవాదులు, పోలీసులు పరస్పరం సహకరించుకోవడం వల్లే లోక్ అదాలత్ లు విజయవంతం అవుతాయాని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా శనివారం మెట్‌పల్లి సీనియర్ సివిల్ కోర్టులో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఇట్టి సదస్సుకి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జ్ మాట్లాడుతూ. బార్ అసోసియేషన్ సభ్యులు, డివిజన్ పోలీసుల పరస్పర సహకారం వలన కోర్టులో అత్యధిక సంఖ్యలో కేసులు రాజీ అవుతున్నాయని, వారికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, అడిషనల్ పిపి చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పిపి ప్రణయ్, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సంబురంగా గాజుల వేడుక లో పాల్గొన్న మనాలి ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ గంగానగర్ ప్రాంతంలో అక్కడి మహిళలు సంబురంగా శనివారం సాయంత్రం గాజుల పండుగను వేడుకగా జరుపుకున్నారు. ఈ వేడుకలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొని అక్కడి మహిళలకు గాజులు తొడుగగా వారు ఆమెను వదినగా భావించి ఆశీర్వచనం తీసుకున్నారు. అదేవిధంగా స్థానిక మహిళలు సైతం మనాలి ఠాకూర్ కు గాజులు తొడిగి వాళ్లకున్న ప్రేమను తెలియజేశారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ మహిళల మధ్య ఏవో మాటలా వల్ల వచ్చే పొరపొచ్చాలు, అపార్థాలు ఈ పండుగ రోజున తొలగిపోతాయనే నమ్మకంతో గాజుల పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఇక్కడి మహిళలకు మధ్య ఉన్న ఐక్యత, సాంప్రదాయాల పట్ల ఉన్న నిబద్ధతను అభినందించారు. రామగుండం నియోజకవర్గంలోని మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. అలాగే గంగానగర్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను మహిళలకు వివరించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.

## సిఐ, ఎస్ఐలకు ఘన సన్మానం

**సూర్య కోరుట్ల టౌన్**




కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సురేష్ బాబు, కోరుట్ల ఎస్ఐ చిరంజీవి,రెండవ ఎస్ఐ రామచంద్రం గౌడ్‌లను సీనియర్ జర్నలిస్ట్ బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం జరిగిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు పట్టణంతోపాటు కోరుట్ల మండలం,కోరుట్ల సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంలో పోలీస్ అధికారుల పాత్ర అభినందనీయమన్నారు. అదేవిధంగా వినాయక నిమజ్జన మహోత్సవ కార్యక్రమాలు కూడా భక్తిశ్రద్ధలతో,ఆనందోత్సహాల మధ్య జరుపుకునేందుకు అనేక సలహాలు సూచనలు ఇచ్చి ఎన్నడులేని విధంగా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన మహోత్సవం నిర్వహించుకునేలా చేశారన్నారు. మూడు రోజుల పాటు జరిగిన నిమజ్జనం వేడుకల్లో నిద్రహారాలు లేకుండా విధులు నిర్వహించినందుకు గాను ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.పోలీస్ అధికారులకు సహకరించిన గణేష్ ఉత్సవ కమిటీ మంటపాల నిర్వహకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బద్ది మురళి, అంబేద్కర్ సంఘ నాయకులు గోరుమంతుల సత్తయ్య,బలిజ సంతోష్ కుమార్, సామల వేణుగోపాల్, కండ్లే మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలపై పోరాడేది టిపిసిపిఎనే

- టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్


సూర్య, కోరుట్ల టౌన్.



పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియే షన్ ముందుంటుందని రాష్ట్ర కార్యదర్శి ,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు.శనివారం కోరుట్ల పట్టణంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షుడు పబ్బా శివానందం ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి పెన్షనర్స్ సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ హాజరయ్యారు.ఈ సమావేశంలో కోరుట్ల డివిజన్ పెన్షనర్ల అసోసియేషన్ కు ఇటీవల 5వసారి ఏకగ్రీవంగా ఎన్నికయిన సమస్త కార్యవర్గంను హరిఅశోక్ కుమార్ అభినందిస్తూ సన్మానించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తమ కోరుట్ల టీపీసీఏ సంఘానికి సహకరిస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కే.సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,ఎం.పి.ధర్మపురి అరవింద్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగా రావు లకు కృతజ్ఞతలు తెలిపారు..పెండింగులో ఉన్న డి.ఏ.లతో పాటు పీఆర్సీ సత్వరం మంజూరు తదితర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.ఈ సమావేశంలో కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం ,కార్యదర్శి గంటేడి రాజ్మోహన్,వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం,గౌరవ సలహాదారు గుంటుక సాంబమూర్తి,కోశాధికారి ఎన్.లక్ష్మీ నారాయణ ,ఉపాధ్యక్షుడు ఎం.డి .సైఫోద్దీన్,సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య, కోరుట్ల,మేడి పల్లి,కథలాపూర్ మండలాల పెన్షనర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయండి

సూర్య, గన్నేరువరం




భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి తలపెట్టిన సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలని , అలాగే 17 సెప్టెంబర్ న తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని మోదీ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని గన్నేరువరం బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ పిలుపునిచ్చారు. ఇట్టి కార్యాశాల సమావేశానికి ముఖ్యఅతిథిగా గుగ్గిళ్లపు రమేష్ హాజరై పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశనం చేశారు. పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలను ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు వివరించారు. 17న జిల్లాలోని అన్ని మండలం లో రక్తదాన శిబిరాలను నిర్వహించాలన్నారు.18న స్వచ్ఛభారత్ కార్యక్రమం, ఆత్మనిర్భర భారత్ , వికసిత్ భారత్ అంశాలపై మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రోగ్రాములు, చిత్రలేఖనం లాంటి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. 21న యువ మోర్చా ఆధ్వర్యంలో నమో మారథన్ ను చేపట్టి , యువత విద్యార్థులను ఈ ప్రోగ్రాంలో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. 25న దీన్ దయాళ్ జి కి నివాళులు అర్పించడం, బూత్ స్థాయిలో మొక్కలు నాటడం , 27 న దివ్యాంగులకు సన్మానం, ఉపకరణాలు పంపిణీ చేపట్టాలని తెలిపారు. 2న మహాత్మా గాంధీకి , లాల్ బహుదూర్ శాస్త్రి లకు నివాళులు, పుష్పాంజలి అర్పించాలని, అదే రోజున ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ విలాసారం రామచంద్రం ఎలేటి చంద్రారెడ్డి మచ్చ బాలరాజు పుల్లెల రాము అరికాంతపు అనిల్ రెడ్డి నందికొండ సురేందర్ రెడ్డి పుల్లల జగన్మోహన్నందికొండ స్వామి రెడ్డి కనుకుంట్ల విష్ణు బలరాం రెడ్డి బుర్ర చంద్రశేఖర్ బుర్ర సత్తయ్య గూడూరి జగన్ బూత్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు

## బీజేపీ ఆధ్వర్యంలో సేవ పక్షం కార్యసాల నిర్వహణ

సూర్య,రాయికల్



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ,జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు సూచన మేరకు సేవా-పక్షం రాయికల్ పట్టణ,మండల కార్యశాల రాయికల్ పట్టణ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి,మండల అధ్యక్షులు ఆకుల మహేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా మీడియా ప్రతినిధి,సేవా పక్షం రాయికల్ పట్టణ ఇన్చార్జి భూమి రమణ,నాయకులు మాట్లాడుతూ రానున్న సెప్టెంబర్ 17 నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని,విశ్వకర్మ జయంతి ,తెలంగాణ విమోచన దినోత్సవం,అలాగే అక్టోబర్ 2 మహాత్మ గాంధీ జయంతి,డాక్టర్ రాజేంద్రప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాయికల్ పట్టణంలోని అన్ని వార్డుల్లో,గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు కూనారపు భూమేష్,బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు కడార్ల శ్రీనివాస్,అల్లే నరసయ్య, తోపారపు ఆశన్న,ఎల్లా గౌడ్,సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి, గాజంగి అశోక్, ఆసరి మల్లేష్,సామల్ల సతీష్,బొడుగం శ్రీకాంత్, పటేల్ రాము, కల్లెడ శేఖర్, కల్లెడ హరీష్, ఆడెపు రాజీవ్, పరంకుశం వెంకటాద్రి, చింత అజయ్, భీమ లింగం, చంద రమేష్, దాసరి సంతోష్, కైరాం సుదర్శన్, వాసం నరసయ్య, మచ్చ గంగరాజం,వేముల లక్ష్మీకాంతం, లింగంపల్లి రాజేష్, పురె శ్రీధర్,సంజీవ్,మూగల రవితేజ, రుద్రవరపు శివకుమార్, సింగు నరేష్, మండల ప్రధాన కార్యదర్శులు బండారి సాయిరాజ్ గౌడ్,ఏనుగు రవీందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు రవీందర్,కార్యదర్శులు శేఖర్,సత్తయ్య,సబిత,ఎస్టీ మోర్చా అధ్యక్షులు తిరుపతి నాయక్, దిశ కమిటీ మెంబెర్ భిక్కు,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## అద్వైత ఇంటర్నేషనల్ స్కూల్లో హిందీ దివస్ వేడుకలు

సూర్య, కరీంనగర్



అద్వైత ఇంటర్నేషనల్ స్కూల్లో హిందీ దివస్ వేడుకలను ఉత్సాహభరితం గా జరిపారు. దేశాన్ని ఏకతాబద్ధంగా నిలిపే భాషగా హిందీ ప్రాముఖ్యతను ఈ వేడుకలు ప్రతిబింబించాయి. విద్యార్థులు ప్రత్యేక సభలో హిందీ దివస్ ఆవిర్భావం, ప్రాధాన్యం గురించి వివరించి, 1949 సెప్టెంబర్ 14న హిందీని భారత అధికార భాషగా గుర్తించబడిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ సభలో విద్యార్థులు ప్రసంగాలు, కవితలు, నినాదాల ద్వారా హిందీ భాష యొక్క సౌందర్యాన్ని, సాంస్కృతిక సంపదను ఆవిష్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్లు మాతృభాషలో మాట్లాడే ప్రాముఖ్యతను తెలియజేశాయి. అనంతరం జరిగిన కాస్ట్యూమ్ లో విద్యార్థులు తులసీదాస్, సంత్ కబీర్, హరివంశ్‌రాయ్ బచ్చన్, మీరాబాయి, మహాదేవి వర్మ, రామ్‌ధారి సింగ్ దింకర్ వంటి ప్రసిద్ధ హిందీ కవులు, రచయితల వేషధారణలో ప్రవేశించి వారి రచనల నుండి ప్రేరణాత్మక అంశాలను పంచుకున్నారు. ఈ సందర్భంలో చైర్మన్ కొమరయ్య సొగాని భాష మన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుందని, హిందీ దేశాన్ని ఏకతా బంధంతో కలుపుతుందని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల ప్రదర్శనలు మాతృభాషపై గౌరవంతో పాటు సాంస్కృతిక మూలాలను అనుసంధానించాయని ఆయన అన్నారు. డైరెక్టర్ అనుదీప్ సోగాని ఈ కార్యక్రమం హిందీ భాష వైభవాన్ని, శక్తిని గుర్తు చేస్తోందని, విద్యార్థుల ప్రదర్శనలు హిందీ సాహిత్య సారాన్ని ప్రతిబింబించాయని పేర్కొన్నారు.ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ విద్యార్థులు, హిందీ విభాగం చేసిన కృషిని అభినందించారు. హిందీ దివస్ ప్రతి ఒక్కరిని సాంస్కృతిక గుర్తింపును కాపాడటానికి, జాతీయ గౌరవాన్ని పెంపొందించటానికి ప్రోత్సహిస్తుందని వారు తెలిపారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తుగా హిందీ దివస్ వేడుకలు

సూర్య, రాయికల్




రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ రాయికల్ లో భారత రాజ్యాంగం హిందీని అధికారిక భాషగా స్వీకరించిన రోజున, ప్రతి సంవ త్సరం సెప్టెంబర్ 14న నిర్వహించే హిందీ భాషా దినోత్సవం ఈ సంవ త్సరం కూడా ముందుగా ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా పాఠశాల విద్యార్థులలో హిందీ భాషపై ఆసక్తిని,గౌరవాన్ని పెంపొం దించేందుకు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు పద్య పఠనం, నాటకాలు,పాటలు,హిందీలో ప్రసంగాలు, నృత్యాలు, ప్రాజెక్టు వర్క్ వంటివి చేయడం జరిగింది. ముఖ్యంగా, విద్యార్థు లు తమ హిందీ భాషా జ్ఞానాన్ని ప్రదర్శించడానికి,రోజువారీ జీవితంలో హిందీ భాష వినియోగాన్ని ప్రోత్సహించడానికి ఈ కార్యకలాపాలు దోహద పడ్డాయని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు మాట్లాడుతూ విద్యార్థులు హిందీ భాష ప్రాముఖ్యత ను,దాని సంస్కృతిని అర్థం చేసుకోవాలన్నదే మా ఉద్దేశ్యం అని,ప్రతి విద్యార్థి హిందీని తమ దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకుని,దాన్ని గౌరవిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

సూర్య, కోరుట్ల టౌన్



కోరుట్ల నియోజకవర్గంలో ఇందిర మ్మ ఇళ్ల నిర్మాణం లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపుల విషయంలో అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని కోరుట్ల పట్టణానికి చెందిన ఉదయ్ బేగం ఇటీవల మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టగా స్థానిక వార్డు అధికారి బిల్లు చెల్లింపు సమయంలో 15వేల రూపాయలు లంచం రూపంలో తీసుకున్నాడని ఈ విషయం బయటకు రావడంతో సదరు అధికారి తిరిగి ఆ డబ్బులు లబ్ధిదారుకు చెల్లించారని ఈ విషయం తమకు విశ్వసనీయంగా తెలిసిందని అన్నారు.కోరుట్ల నియోజకవర్గంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందాలని నియోజ కవర్గంలో ఇలాంటి అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కృష్ణా రావు జిల్లా కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో కృష్ణారావుతో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కోర్సులకు ఇన్స్ట్రక్టర్ లుగా పనిచేయడానికి మహిళలు దరఖాస్తు చేసుకోండి

-ఆర్జీ-3 అధికార ప్రతినిధి సుదర్శనం

సూర్య, సెంటినరీ కాలనీ



రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న పలు వృత్తి విద్యా కోర్సులకు ఇన్స్ట్రక్టర్ లు అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ఆర్జీ-3 పర్సనల్ విభాగాధిపతి,అధికార ప్రతినిధి బి.సుదర్శనం శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, డిటిపి(కంప్యూటర్), స్పోకెన్ ఇంగ్లీష్, జూట్ బ్యాగ్స్ తయారీ మొదలగు నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలుగా పనిచేయ డానికి ఆసక్తి, అర్హత, అనుభవం గల సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు, పరిసర గ్రామాల మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. దరఖాస్తుతో పాటు సంబంధిత విభాగంలో అనుభవ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు జతచేసి రామగుండం-3 ఏరియా జీ.ఎం.కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు తేదీ: 20.09.2025. సాయంత్రం 5 గంటల లోపు అందజేయా లని కోరారు. ఇతర వివరాలకై ఏరియా పర్సనల్ విభాగం నందు సంప్రదించాలని కోరారు.